RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | శుక్రవారం, జూన్ 5, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 46 | పేజీలు: 8 | వెల : రూ.1



## మోడీ ది రికార్డ్

9వ తేదీతో

12 ఏళ్ల 15 రోజులు పూర్తి



## త్వరలో ఇండియాకు వస్తా..

హైదరాబాద్, జూన్ 4 : పరారీలో ఉన్న లలిత్ మోడీ, భారత్‌కు తిరిగి రావడం, చట్టపరమైన విషయాల గురించి క్లియర్ గా మాట్లాడారురు. "నేను పారిపోవడం లేదు. ఈ రోజు నా స్నేహితులలో చాలా మంది అధికారంలో ఉన్నారని చెప్పాను, కానీ నేను సహాయం కోసం ఎవరికీ ఎప్పుడూ ఫోన్ చేయలేదు" అని అన్నారు. నేను మోదీ చాలా క్లోజ్‌గా ఉండే వాళ్లమని ఎప్పుడూ క్రికెట్ గురించి మాత్రమే మాట్లాడుకునే వాళ్లమని వివరించారు. ఐపీఎల్ మాజీ ఛైర్మన్, పరారీలో ఉన్న లలిత్ మోడీ, భారతదేశానికి తిరిగి రావడం, చట్టపరమైన విషయాలతో సహా పలు అంశాలపై ఇంటర్వ్యూలో మాట్లాడారు. తనపై బలమైన కేసు ఉంటే, తాను కోర్టుకు వెళ్లేవాడినని పేర్కొన్నారు. లలిత్ మోడీ భారత న్యాయ ప్రక్రియను కూడా ప్రశ్నించారు. "నేను ఏ చట్టం నుంచీ పారిపోవడం లేదు. నాపై పక్కా కేసు ఉండి ఉంటే,

(మిగతా 2వ పేజీలో)

## కార్మికులను ప్రభుత్వం మోసం చేసింది: హరీష్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను, కార్మికులను మోసం చేస్తోందని, ఆరు డీఏలను పెండింగ్‌లో పెట్టడం దారుణమని ఆరోపించారు. పటాన్‌చెరువు సిగాచి పరిశ్రమలో మరణించిన కార్మికుల కుటుంబాలకు పరిహారం విషయంలోనూ ప్రభుత్వం అన్యాయం చేసిందని దయ్యబట్టారు. జీహెచ్ఎంసీ, ఆర్టీసీ, సింగరేణి కార్మికులను వంచించిందని, రెండేళ్లు గడుస్తున్నా పీఆర్సీ ప్రకటన లేకపోవడం ప్రభుత్వ వైఫల్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అంగన్‌వాడీల్లో జూన్ 12 నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకం

### చిన్నారుల పోషకాహారానికి తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు



హైదరాబాద్, జూన్ 4 : తెలంగాణ రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల పోషకాహార స్థాయిని మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల్లో జూన్ 12 నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. తొలి దశలో ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ పథకం కింద అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ప్రతిరోజూ ఉప్మా లేదా కిచిడీతో పాటు పాలు అందించనున్నారు. ఇప్పటికే మధ్యాహ్న భోజనం, గుడ్లు, ఇతర పోషకాహార పదార్థాలు అందుతున్న నేపథ్యంలో ఉదయం అల్పాహారం కూడా

(మిగతా 2వ పేజీలో)



## నారాయణపేటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన

నారాయణపేట మక్తల్ – నారాయణపేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం (MNKLIS) పనుల పురోగతి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్, ప్లాన్ మ్యాప్స్‌ను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టుల పనులను పరిశీలించడానికి ఈరోజు బెంగుళూరు నుంచి నేరుగా నారాయణపేట జిల్లా మక్తల్ చేరుకున్న ముఖ్యమంత్రి మొదటగా మక్తల్ -- నారాయణపేట -- కొడంగల్ ఎత్తిపోతల పథకంపై జరుగుతున్న పనులను వివరించే ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. మక్తల్ మండలం కాట్రేవుపల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న ఎత్తిపోతల ప్రాజెక్టు ప్యాకేజీ -1 సైట్ వద్దకు చేరుకుని అక్కడ పనులను పరిశీలించారు. ప్యాకేజీ -1 లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత మేరకు పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటు పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తో పాటు కర్నాటక మాజీ మంత్రి ఎన్ఎస్ బోసెరాజు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు.



## ఎండల ఎఫెక్ట్.. తెలంగాణలో బీర్ల విక్రయాల జోరు

### రెండు నెలల్లో 14 కోట్ల బీర్లు అమ్మకం.. ప్రభుత్వ ఖజానాకు భారీ ఆదాయం.

హైదరాబాద్, జూన్ 4 : తెలంగాణలో మండిపోతున్న ఎండలు బీర్ల అమ్మకాలకు ఊతమిచ్చాయి. ఏప్రిల్, మే నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా బీర్ల విక్రయాలు భారీగా పెరిగి రికార్డు స్థాయికి చేరుకున్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి సుమారు 4 కోట్ల బీర్లు అదనంగా అమ్ముడవగా, మొత్తం విక్రయాలు 14 కోట్లకు చేరినట్లు సమాచారం. ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్--మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో బీర్ల వినియోగం అత్యధికంగా నమోదైంది. సాధారణ రోజుల్లో 1.5 లక్షల కేసుల వరకు ఉండే అమ్మకాలు, ఎండల తీవ్రత కారణంగా రోజుకు 2.2 లక్షల కేసులకు పెరిగినట్లు తెలుస్తోంది. బీర్ల విక్రయాలు పెరగడంతో ప్రభుత్వానికి ఎక్సైజ్ ఆదాయం కూడా భారీగా సమకూరుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో మద్యం ద్వారా వచ్చే వార్షిక ఆదాయం సుమారు రూ. 10 వేల కోట్లుగా ఉండగా, ప్రస్తుతం అది నాలుగు రెట్లు పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. వేసవి సెలవులు, పెళ్లిళ్ల సీజన్, అధిక ఉష్ణోగ్రతలు బీర్ల అమ్మకాల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా వ్యాపారులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలోని వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లలో బీర్లకు భారీ డిమాండ్ కనిపిస్తోంది. అయితే అధిక మద్యం సేవనం ఆరోగ్యానికి హానికరమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎండల సమయంలో మద్యం సేవించడం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సూచిస్తున్నారు.

## ఫ్యూచర్ సిటీ ఎకరానికి 1.24 కోట్ల పరిహారం



హైదరాబాద్, జూన్ 4(వాయిస్ టుడే ) : తెలంగాణలోని అర్బన్ రీజియన్లలో భూముల ధరలు విపరీతంగా పెరగడంతో ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల భూసేకరణ కోసం ప్రభుత్వం రికార్డు స్థాయి పరిహారం చెల్లిస్తోంది. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమీపంలోని కొంగర ఖుర్ద్, కొంగర కలాన్ గ్రామాల్లో ఫ్యూచర్ సిటీకి అనుసంధానంగా నిర్మించే గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే కోసం ఎకరాకు గరిష్టంగా రూ. 1.24 కోట్ల భారీ పరిహారాన్ని ప్రభుత్వం చెల్లించింది. రూ. 4,600 కోట్లతో ప్రతిపాదించిన 300 అడుగుల ఈ రహదారి కోసం రెండు దశల్లో మొత్తం 1,500 ఎకరాలను సేకరిస్తున్నారు.తెలంగాణ రాజధాని పరిసర ప్రాంతాలలో, ముఖ్యంగా కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో భూముల ధరలు ఆకాశాన్ని

(మిగతా 2వ పేజీలో)

## 2027లో కేటీఆర్ పాదయాత్ర



హైదరాబాద్, జూన్ 4(వాయిస్ టుడే ) : ఏ పార్టీ నేత పాద యాత్ర చేసే ఎన్నికల్లో ఆ పార్టీ గెలవడం ఖాయం. ఈ సంప్రదాయం తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్.రాజశేఖరరెడ్డి ఈ పాదయాత్రల సంస్కృతికి శ్రీకారం చుట్టారు. పదేళ్ల టీడీపీని గద్దెలోకి దించేందుకు ఆయన పాదయాత్ర చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత వైఎస్సార్ తనయుడు జనగ్ కూడా పాదయాత్ర చేశారు. రాష్ట్ర విభజన తర్వాత 2019లో అధికారంలోకి వచ్చారు. ఇక 2023లో టీడీపీ నేత లోకేశ్ పాదయాత్ర చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చింది. 2022లో తెలంగాణలో రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఇదే సెంటిమెంటు కొనసాగించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పాదయాత్రను ఎంచుకున్నారు. 2027లో రాష్ట్రవ్యాప్త పాదయాత్ర చేపట్టనున్నట్లు తాజాగా కేటీఆర్ ప్రకటించారు. గతంలో కూడా చెప్పాడు. ఇది తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చనీయాంశమైంది. తాజాగా "ఈలోపు ఫిట్ అవుతాను" అని చెప్పుతూ, పాదయాత్ర మార్గం పార్టీ చర్చల అనంతరం నిర్ణయిస్తామని తెలిపారు. ఇది సాధారణ ప్రకటన కాదు. ఇది బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం తీసుకురావడంలో భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి అధికారం లక్ష్యంగా ఈ పాదయాత్రం ఉంటుందని పేర్కొంటున్నారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీఆర్ఎస్‌కు ప్రజల మధ్య ఒక దూరం ఏర్పడిందని. ఇది చాలా ముఖ్యమైన అంగీకారం. ఎందుకంటే, ఏ పార్టీ అయినా అధికారంలో ఉన్నప్పుడు పాలనా యాంత్రికత, అధికార దూరం వల్ల గ్రామీణ--ప్రజా స్థాయి సంబంధాలు బలహీనపడతాయి. బీఆర్ఎస్ ఈ వాస్తవాన్ని అంగీకరించి, పాదయాత్ర ద్వారా ఆ అంతరాన్ని తగ్గించాలని నిర్ణయించుకోవడం రాజకీయంగా బాధ్యతావంతమైన వైఖరి.ఏ పార్టీ నేత పాద యాత్ర చేసే ఎన్నికల్లో ఆ పార్టీ గెలవడం ఖాయం. ఈ సంప్రదాయం తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతోంది. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్.రాజశేఖరరెడ్డి ఈ పాదయాత్రల సంస్కృతికి శ్రీకారం చుట్టారు. పదేళ్ల టీడీపీని గద్దెలోకి దించేందుకు ఆయన పాదయాత్ర చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత వైఎస్సార్ తనయుడు జనగ్ కూడా పాదయాత్ర చేశారు. రాష్ట్ర విభజన తర్వాత 2019లో అధికారంలోకి వచ్చారు. ఇక 2023లో టీడీపీ నేత లోకేశ్ పాదయాత్ర చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చింది. 2022లో తెలంగాణలో రేవంత్‌రెడ్డి పాదయాత్ర చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఇదే సెంటిమెంటు కొనసాగించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పాదయాత్రను ఎంచుకున్నారు.

### 2027లో జనంలోకి..

2027లో రాష్ట్రవ్యాప్త పాదయాత్ర చేపట్టనున్నట్లు తాజాగా కేటీఆర్ ప్రకటించారు. గతంలో కూడా చెప్పాడు. ఇది తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చనీయాంశమైంది. తాజాగా "ఈలోపు ఫిట్ అవుతాను" అని చెప్పుతూ, పాదయాత్ర మార్గం పార్టీ చర్చల అనంతరం నిర్ణయిస్తామని తెలిపారు. ఇది సాధారణ ప్రకటన కాదు. ఇది బీఆర్ఎస్‌కు

(మిగతా 2వ పేజీలో)

# త్వరలో ఇండియాకు వస్తా..

అది 17 ఏళ్లలోపే కోర్టుకు చేరి ఉండేది." ఇప్పటి వరకు తనపై ఎలాంటి క్రిమినల్ శిక్ష పడలేదని ఆయన పేర్కొన్నారు. "నేను ఏదైనా తప్పు చేసి ఉంటే, చర్య తీసుకుని ఉండేవారు."పరారీలో ఉన్న లలిత్ మోడీ తన సమస్య భారత ప్రభుత్వంతో కాదని, న్యాయ ప్రక్రియలోని నెమ్మదితోనే ఉందని పేర్కొన్నారు. చాలా కేసుల్లో నిజం బయటపడటానికి సంవత్సరాలు పడుతుందని ఆయన అన్నాడు. నెమ్మదైన న్యాయ ప్రక్రియే ఒక శిక్షగా మారుతుందని అన్నారు. ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోడీ ఐపీఎల్ గురించి మాట్లాడుతూ, "వ్యవస్థ అంగీకరించినా, అంగీకరించకపోయినా, నేను ఈ ఆటను, లీగ్‌ను చాలా నిశితంగా చూస్తున్నాను." "ఈ రోజు నా ప్రాధాన్యత నా కుటుంబం, నా పిల్లలే. నా వల్ల, వారు ఊహించలేని పరిస్థితులను ఎదుర్కొన్నారు. ఐపీఎల్ కూడా నాకు బిడ్డతో సమానం" అని అన్నారు. అధికార పార్టీతో తనకున్న సాన్నిహిత్యం గురించి లలిత్ మోడీ మాట్లాడుతూ, "ఈ రోజు నా స్నేహితుల్లో చాలా మంది అధికారంలో ఉన్నారు, కానీ నేను సహాయం కోసం ఎవరికీ ఫోన్ చేయలేదు. 17 ఏళ్లలో, నా స్వలాభం కోసం నేను ఏ రాజకీయ సంబంధాలను ఉపయోగించుకోలేదు." అని అన్నారు. "నేను కోరుకుంటే చాలా మందికి ఫోన్ చేసి ఉండొచ్చు, కానీ నేను ఎవరినీ సహాయం అడగలేదు." అని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని గొప్ప క్రికెట్ అభిమానిగా మాజీ ఐపీఎల్ ఛైర్మన్,క్రికెట్ నిర్వాహకుడు లలిత్ మోడీ అభివర్ణించారు. తనకు, ప్రధాని మోదీకి మధ్య జరిగే చర్చల్లో ఎక్కువ భాగం అహ్మదాబాద్‌లో క్రికెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఉండేవని అన్నారు. గుజరాత్‌లో క్రికెట్ అభివృద్ధిపై ప్రధాని మోదీ ఎల్లప్పుడూ ఉత్సాహంగా ఉండేవారని చెప్పారు."మా సంభాషణలు కేవలం క్రికెట్ గురించే ఉండేవి," అని లలిత్ మోడీ అన్నారు, "నరేంద్ర మోదీ క్రికెట్ అభిమాని. ఆయనకు అహ్మదాబాద్‌లోని క్రికెట్ మౌలిక సదుపాయాలపై ఆసక్తి ఉండేది, మా చర్చలు క్రికెట్‌కే పరిమితమయ్యాయి." "నేను నరేంద్ర మోదీకి సన్నిహితంగా ఉండేవాడిని, కానీ ఆ సాన్నిహిత్యం క్రికెట్ విషయంలోనే కానీ రాజకీయాల విషయంలో కాదు." అని స్పష్టం చేశారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం గురించి ఇటీవల చేసిన ప్రకటనల తర్వాత లలిత్ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు . అవకాశం ఇస్తే, ప్రేక్షకులకు మెరుగైన వీక్షణా అనుభవాన్ని అందించడానికి ఆ స్టేడియంను కూల్చివేసి తిరిగి నిర్మిస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలోని ప్రముఖ క్రికెట్ స్టేడియంలలో ఒకటిగా పరిగణించే ఈ మైదానంపై ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి.

**'నేను స్టేడియంను విమర్శించలేదు'**

తాను స్టేడియంను విమర్శించలేదని, భారత క్రీడా మౌలిక సదుపాయాల కోసం ఒక పెద్ద



దార్శనికత గురించి మాట్లాడుతున్నానని లలిత్ మోడీ అన్నారు. "ఈ రోజు ఇది భారత్‌లోనే అత్యుత్తమ స్టేడియం, కానీ అది సరిపోదు. నేను దానిని కూల్చివేస్తానని చెప్పాను. నేను దానిని కూల్చివేయడం గురించి మాట్లాడితే, ఇతర స్టేడియంలను కూడా కూల్చివేయాల్సి వస్తుంది. ఈ రోజు ఇది భారత్‌లోనే అత్యుత్తమ స్టేడియం అని నేను స్పష్టంగా చెప్పాను. కానీ నేను అంతర్జాతీయ స్థాయి అభిమానుల అనుభవాన్ని అందించాలనుకుంటే, నేను దానిని కూడా పునర్నిర్మిస్తాను." అని పేర్కొన్నారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)కి నేడు ఉన్న ఆర్థిక శక్తి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రపంచంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక క్రీడా మైదానాలకు దీటుగా దేశంలో స్టేడియాలను నిర్మించాలని లలిత్ అన్నారు. "ఈ రోజు వెంబ్లీ స్టేడియం, లార్డ్స్, బార్సిలోనా క్యాంప్ నౌ, మాంచెస్టర్ యునైటెడ్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్ సిటీ ఎతిహాద్ స్టేడియంలను చూడండి. అవన్నీ మన స్టేడియాల కంటే ఎంతో ఉత్తమమైనవి. ఈ రోజు బీసీసీఐ వద్ద గతంలో కంటే ఎక్కువ డబ్బు ఉంది, కాబట్టి మనం మరింత పెద్ద స్థాయిలో ఆలోచించాలి." అని సూచించారు

# 2027లో కేటీఆర్ పాదయాత్ర

పూర్వ వైభవం తీసుకురావడంలో భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు. 2028 అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి అధికారం లక్ష్యంగా ఈ పాదయాత్రం ఉంటుందని పేర్కొంటున్నారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీఆర్ఎస్‌కు ప్రజల మధ్య ఒక దూరం ఏర్పడిందని. ఇది చాలా ముఖ్యమైన అంగీకారం. ఎందుకంటే, ఏ పార్టీ అయినా అధికారంలో ఉన్నప్పుడు పాలనా యాంత్రికత, అధికార దూరం వల్ల గ్రామీణ--ప్రజా స్థాయి సంబంధాలు బలహీనపడతాయి. బీఆర్ఎస్ ఈ వాస్తవాన్ని అంగీకరించి, పాదయాత్ర ద్వారా ఆ అంతరాన్ని తగ్గించాలని నిర్ణయించుకోవడం రాజకీయంగా బాధ్యతావంతమైన వైఖరి.వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి చంద్రబాబు నాయుడు, రాహుల్ గాంధీ వరకు అనేక నాయకులు పాదయాత్రల ద్వారా తమ రాజకీయ జీవితాల్లో కీలక మలుపులు తిప్పుకున్నారు. కేటీఆర్ కూడా ఇప్పుడు అదే మార్గం ఎంచుకోవడం ఆయన ఇమేజ్‌ను 'హై--టెక్, అర్బన్ నాయకుడి' నుంచి 'ప్రజా నాయకుడి'గా మార్చుకోవాలన్న తపనను సూచిస్తోంది. కేటీఆర్ మరో ముఖ్యమైన విషయం స్పష్టం చేశారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేస్తుందని, ఎలాంటి కూటములు లేవని. ఇది ఒకవైపు ధైర్యవంతమైన నిర్ణయం కాగా, మరోవైపు ప్రస్తుత రాజకీయ సమీకరణాల్లో ఆఖకి పెద్ద సవాలు కూడా. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉన్న అసంతృప్తి బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తున్నప్పటికీ, పార్టీ సంస్థాగత బలం గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో పాదయాత్ర ద్వారా కేడర్‌ను పునరుజ్జీవింపజేయడం, కొత్త నాయకత్వాన్ని గుర్తించడం, ప్రజల సమస్యలను నేరుగా అర్థం చేసుకోవడం అత్యంత కీలకం.కేటీఆర్ పాదయాత్ర విజయవంతమైతే, అది బీఆర్ఎస్‌ను మళ్లీ తెలంగాణ రాజకీయాల్లో ప్రధాన ఆప్షన్‌గా నిలబెట్టవచ్చు. ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో ఇప్పటికీ ఉన్న సానుభూతిని మళ్లీ సక్రమంగా ఉపయోగించుకోవడానికి ఇది ఉపయోగపడవచ్చు. అయితే, పాదయాత్ర కేవలం నడక మాత్రమే కాదు. దాని వెనుక స్పష్టమైన అజెండా, ప్రజల సమస్యలపై నిజమైన



దృష్టి, స్థిరమైన సందేశం ఉండాలి. లేనప్పుడు ఇది ఒక ఏడాది ముందు ఎన్నికల డ్రామాగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. 2027లో ఆయన పాదయాత్ర ఎంతవరకు ప్రజలను ఆకట్టుకుంటుందనేది రాబోయే రోజుల్లో తేలాల్సి ఉంది.వైఎస్ రాజశేఖర్ రెడ్డి నుంచి చంద్రబాబు నాయుడు, రాహుల్ గాంధీ వరకు అనేక నాయకులు పాదయాత్రల ద్వారా తమ రాజకీయ జీవితాల్లో కీలక మలుపులు తిప్పుకున్నారు. కేటీఆర్ కూడా ఇప్పుడు అదే మార్గం ఎంచుకోవడం ఆయన ఇమేజ్‌ను 'హై--టెక్, అర్బన్ నాయకుడి' నుంచి 'ప్రజా నాయకుడి'గా మార్చుకోవాలన్న తపనను సూచిస్తోంది. కేటీఆర్ మరో ముఖ్యమైన విషయం స్పష్టం చేశారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేస్తుందని, ఎలాంటి కూటములు లేవని. ఇది ఒకవైపు ధైర్యవంతమైన నిర్ణయం కాగా, మరోవైపు ప్రస్తుత రాజకీయ సమీకరణాల్లో ఆఖకి పెద్ద సవాలు కూడా. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఉన్న అసంతృప్తి బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తున్నప్పటికీ, పార్టీ సంస్థాగత బలం గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో పాదయాత్ర ద్వారా కేడర్‌ను పునరుజ్జీవింపజేయడం, కొత్త నాయకత్వాన్ని గుర్తించడం, ప్రజల సమస్యలను నేరుగా అర్థం చేసుకోవడం అత్యంత కీలకం.కేటీఆర్ పాదయాత్ర విజయవంతమైతే, అది బీఆర్ఎస్‌ను మళ్లీ తెలంగాణ రాజకీయాల్లో ప్రధాన ఆప్షన్‌గా నిలబెట్టవచ్చు. ముఖ్యంగా గ్రామీణ తెలంగాణలో ఇప్పటికీ ఉన్న సానుభూతిని మళ్లీ సక్రమంగా ఉపయోగించుకోవడానికి ఇది ఉపయోగపడవచ్చు. అయితే, పాదయాత్ర కేవలం నడక మాత్రమే కాదు. దాని వెనుక స్పష్టమైన అజెండా, ప్రజల సమస్యలపై నిజమైన దృష్టి, స్థిరమైన సందేశం ఉండాలి. లేనప్పుడు ఇది ఒక ఏడాది ముందు ఎన్నికల డ్రామాగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. 2027లో ఆయన పాదయాత్ర ఎంతవరకు ప్రజలను ఆకట్టుకుంటుందనేది రాబోయే రోజుల్లో తేలాల్సి ఉంది.

# మోడీ ది రికార్డ్

## 9వ తేదీతో 12 ఏళ్ల 15 రోజులు పూర్తి



న్యూఢిల్లీ, జూన్ 4, (వాయిస్ టుడే ) : భారత రాజకీయాల్లో జూన్ 9, 2026 ఒక సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజుగా నిలిచిపోనుంది. ఆ రోజుతో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారతదేశ చరిత్రలోనే అత్యధిక కాలం సేవలు అందించిన నేరుగా ప్రజలు ఎన్నుకున్న ప్రధానిగా సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు. స్వతంత్ర భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న 12 ఏళ్ల 14 రోజుల రికార్డును ప్రధాని మోదీ అధిగమించనున్నారు. సాంకేతికంగా నెహ్రూ మొత్తం ప్రధానిగా ఉన్న కాలం ఎక్కువైనప్పటికీ.. ఆయన మొదటిసారి 1947లో మధ్యంతర ప్రభుత్వానికి ప్రధానిగా సెలెక్ట్ అయ్యారు తప్ప నేరుగా ప్రజల ద్వారా ఎన్నిక కాలేదు. కానీ, 2014 మే 26న మొదటిసారి నేరుగా ప్రజా బ్యాలెట్ ద్వారా ఎన్నికై ప్రధాని పీఠం అధిరోహించిన నరేంద్ర మోదీ, నాటి నుంచి నేటి వరకు నిరంతరాయంగా ప్రజామోదంతోనే ఈ రికార్డును సొంతం చేసుకుంటున్నారు. భారతదేశ మొదటి సార్వత్రిక ఎన్నికలు 1951-52లో జరిగాయి. అంతకంటే ముందు 1947 ఆగస్టు 15 నుండి జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా బాధ్యతలు చేపట్టినప్పటికీ.. అది రాజ్యాంగబద్ధంగా ప్రజల ఓట్లతో ఏర్పడిన ప్రభుత్వం కాదు. ఆ రకంగా చూస్తే నెహ్రూ నేరుగా ప్రజల ద్వారా ఎన్నుకున్న ప్రధానిగా కొనసాగిన నికర కాలం 12 ఏళ్ల 14 రోజులు మాత్రమే. నరేంద్ర మోదీ 2014 మే లో తొలిసారి, ఆ తర్వాత వరుస విజయాలతో నేరుగా ప్రజామోదం పొందుతూ ఈ రికార్డును బద్దలు కొడుతున్నారు. మోదీ సాధించిన ఈ ఘనతకు ఆయన నేతృత్వంలోని లీడర్‌షిప్, దేశవ్యాప్తంగా ఆయనకు ఉన్న తిరుగులేని ప్రజాదరణే ప్రధాన కారణం.నరేంద్ర మోదీ హయాంలో భారతదేశం దశాబ్దాల నాటి సంకీర్ణ రాజకీయాల అస్థిరత నుంచి బయటపడి పటిష్టమైన రాజకీయ సుస్థిరత వైపు అడుగులు వేసింది. ఈ సుస్థిరత వల్లే జీఎస్టీ లాంటి క్లిష్టమైన పన్ను సంస్కరణలు, డిజిటల్ ఇండియా విప్లవం, బ్యాంకింగ్ రంగ ప్రక్షాళన వంటి సంచలన నిర్ణయాలు సాధ్యమయ్యాయి. జాతీయ భద్రత విషయంలో రాజీలేని వైఖరిని ప్రదర్శిస్తూ ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో దేశ అంతర్గత రాజకీయ స్వరూపాన్ని మోదీ మార్చివేశారు.

**సంక్షేమ పథకాలు - అట్టడుగు వర్గాలకు భరోసా**

మోదీని సుదీర్ఘకాలం ప్రధాని పీఠంపై కూర్చోబెట్టిన అసలైన బలం ఆయన ప్రవేశపెట్టిన అంత్యోదయ పథకాలు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా కోట్ల మంది పేదలకు పక్కా ఇళ్లు, ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు, జన్ ధన్ ఖాతాల ద్వారా నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలోకే నగదు బదిలీ వంటివి క్షేత్రస్థాయిలో విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. అవినీతికి తావులేకుండా సాంకేతికతను వాడుకుంటూ ప్రభుత్వ సాయాన్ని నేరుగా పేదవాడి గడపకు చేర్చడం ద్వారా మోదీ మహిళలు, గ్రామీణ ఓటర్లలో ఒక బలమైన 'ప్రో-పూర్ ఇమేజ్‌ను సంపాదించుకున్నారు.గడిచిన పన్నెండేళ్లలో అంతర్జాతీయ దౌత్యరంగంలో భారత స్థానం అగ్రరాజ్యాల సరసనకు చేరింది. మోదీ నాయకత్వంలో భారత్ జి-20 సదస్సును అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించి గ్లోబల్ సౌత్ వాయిస్‌గా అవతరించింది. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభం, మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల సమయంలోనూ భారత్ అనుసరించిన తటస్థ, వ్యూహాత్మక దౌత్యనీతి ప్రపంచ దేశాలను ఆకట్టుకుంది. నేడు ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిన భారత్, త్వరలోనే మూడో స్థానానికి చేరుకోవడానికి సిద్ధంగా ఉంది.

**ఆత్మనిర్భర్ భారత్ - మౌలిక సదుపాయాల విప్లవం**

దేశీయ రక్షణ, ఉత్పాదక రంగాలలో స్వయం సమృద్ధి సాధించడమే లక్ష్యంగా మేక్ ఇన్ ఇండియా , ఆత్మనిర్భర్ భారత్ పిలుపునిచ్చారు. ఫలితంగా నేడు భారత్ మొబైల్ తయారీలో ప్రపంచంలోనే రెండో స్థానానికి చేరింది. రక్షణ ఎగుమతుల్లో సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. జాతీయ రహదారుల నిర్మాణం, వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు, విమానాశ్రయాల ఆధునీకరణ ద్వారా దేశ మౌలిక సదుపాయాల రంగాన్ని ఊహించని వేగంతో పరుగులు పెట్టించారు.నరేంద్ర మోదీ సృష్టించబోయే ఈ చారిత్రాత్మక రికార్డు కేవలం ఒక వ్యక్తిగత మైలురాయి కాదు. ఇది భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ స్థిరత్వానికి, ప్రజలు ఒక బలమైన నాయకత్వంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనం. నెహ్రూ రికార్డును దాటుకుని ముందుకు సాగుతున్న మోదీ నవభారత నిర్మాణంలో తన ముద్రను మరింత బలంగా వేస్తున్నారు



## క్రీడలను ప్రోత్సహిద్దాం..
## మంచి విద్యార్థులను తయారు చేద్దాం

**::: ఎంపి ఈటల రాజేందర్**

రంగారెడ్డి : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎల్బీ నగర్ లో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్ -2026 ముగింపు ఉత్సవాల్లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ తో చేసిన గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈకాలంలో పొద్దున్నుంచి రాత్రి దాకా చదువు తప్ప ఇంకోటి లేదు. అదొక్కటే సరిపోదు, సంపూర్ణత్వం ఇవ్వదు. విద్యార్థికి తనకాళ్ళ మీద తను నిలబడేలా విద్య ఉండాలి తప్ప.. మార్కులే పరమావధి కాకూడదు. అన్నిటినీ తట్టుకొని నిలబడే మానసిక స్థైర్యం అందించేవి క్రీడలు. ప్రభుత్వంతో పాటు అనేక మంది క్రీడాభిమానులు కలిసి ఈ క్యాంప్ నిర్వహించారు. కోచింగ్ ఇచ్చిన టీచర్లకు, ఓపికగా తీసుకువచ్చిన తల్లిదండ్రులకు, నిర్వాహకులకు, అధికారులకు నా హృదయపూర్వక అభినందనలు. మనం కనకూడని వినకూడని అనేక రుగ్మతలు వెంటాడుతున్నాయి.. వాటి నుంచి దూరం చేయగలిగిన సత్తా క్రీడలకు ఉంది. క్రీడలను ప్రోత్సహిద్దాం మంచి విద్యార్థులను తయారు చేద్దామని అన్నారు.

## అంగన్‌వాడీల్లో
## జూన్ 12 నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకం

అందించడం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని తగ్గించాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో ముఖ్యంగా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల్లో రక్తహీనత, తక్కువ బరువు, ఎదుగుదల లోపం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు అధికారులు చెబుతున్నారు. ఉదయం పూట ఖాళీ కడుపుతో కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పోషకాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత, శారీరక ఎదుగుదల మెరుగుపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర ఎండల నేపథ్యంలో అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రకటించిన వేసవి సెలవులను జూన్ 10 లేదా 12 వరకు పొడిగించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. సెలవుల పొడిగింపు నిర్ణయం తీసుకుంటే బ్రేక్‌ఫాస్ట్ పథకం అమలు తేదీలో కూడా మార్పులు జరిగే అవకాశం ఉందని సమాచారం. అంగన్‌వాడీ సేవలను మరింత బలోపేతం చేయడం, చిన్నారులకు నాణ్యమైన పోషకాహారం అందించడం, బాలల ఆరోగ్య సూచీలను మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. పైలట్ ప్రాజెక్ట్ ఫలితాలను పరిశీలించిన అనంతరం రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ పథకాన్ని విస్తరించే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.



## ఫ్యూచర్ సిటీ
## ఎకరానికి 1.24 కోట్ల పరిహారం

తాకుతున్నాయి. ఇటీవల రాయదుర్గం ఏరియాలో ప్రభుత్వం నిర్వహించిన వేలంలో ఎకరాకు రికార్డు స్థాయిలో రూ.204 కోట్లు పలికింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల కోసం రైతుల నుంచి భూములను సేకరించడం పెద్ద సవాలుగా మారింది. దీంతో భూసేకరణ ప్రక్రియ సజావుగా.. ఎలాంటి వివాదాలు లేకుండా సాగడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రికార్డు స్థాయి పరిహారం చెల్లించాల్సి వస్తోంది. తాజాగా ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీకి అనుసంధానంగా ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన కొందరు రైతులకు ప్రభుత్వం రికార్డు స్థాయిలో పరిహారం అందించింది. ఎకరాకు ఏకంగా రూ.1.24 కోట్ల చొప్పున భారీ పరిహారాన్ని అందజేసింది.రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు ఆనుకుని, ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న కొంగర కలాన్, కొంగర ఖుర్ద్ గ్రామాల్లో ప్రస్తుతం బహిరంగ మార్కెట్ ధర ఎకరాకు రూ.8 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు పలుకుతోంది. ఈ ప్రాంతంలో ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం కోసం 15 ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. మార్కెట్ రేట్లు భారీగా ఉండటంతో జిల్లా యంత్రాంగం రైతులతో పలుమార్లు చర్చలు జరిపింది. చివరకు కుదిరిన ఒప్పందం ప్రకారం ఎకరాకు రూ.1.24 కోట్ల రికార్డు స్థాయి పరిహారాన్ని చెల్లించి భూములను స్వాధీనం చేసుకున్నట్లు రంగారెడ్డి జిల్లా ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. ఎక్స్‌ప్రెస్‌వే వెళ్లే మార్గంలోని ఇతర లొకేషన్లను బట్టి రైతులకు ఎకరాకు రూ.30 లక్షల నుంచి రూ.98 లక్షల వరకు అందజేశారు. మారుమూల ప్రాంతాల్లో మాత్రం ఎకరాకు రూ.15 లక్షల చొప్పున చెల్లిస్తున్నారు.కాగా, రావిర్యాల్ ఓఆర్ఆర్ నుంచి మీర్‌ఖాన్‌పేట్ మీదుగా ఆమన్‌గల్ వరకు రెండు విడతల్లో దాదాపు రూ.4600 కోట్ల అంచనా వ్యయంతో 300 అడుగుల వెడల్పైన గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు కోసం మొత్తం 1500 ఎకరాల భూమి అవసరం కానుంది. ఫేజ్-1 కింద 447 ఎకరాల భూసేకరణ ఇప్పటికే పూర్తయింది. ఫేజ్-2 కింద మరో 558 ఎకరాల భూసేకరణ ప్రక్రియ ప్రస్తుతం వేగంగా సాగుతోంది. ఈ భారీ ఎక్స్‌ప్రెస్‌వే రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూర్, కడ్తాల్, ఆమన్‌గల్ మండలాల గుండా వెళ్తుంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన మొత్తం 1500 ఎకరాల భూమిలో దాదాపు 300 ఎకరాలు అటవీ భూమి కాగా.. మరో 200 ఎకరాలు తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ఈ రహదారి అందుబాటులోకి వస్తే ఫ్యూచర్ సిటీకి రవాణా కనెక్టివిటీ మరింత అద్భుతంగా మారనుంది

# గీతంలో ముగిసిన భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ



పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : 'అధునాతన భావనలు, బోధనా పద్ధతులు, విద్యా సాధనాలు' అనే అంశంపై భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన మూడు రోజుల రెసిడెన్షియల్ వృత్తి వికాస కార్యక్రమం (ఆర్పీడీపీ) హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్ సహకారంతో, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని భౌతికశాస్త్ర విభాగం నిర్వహించింది. భావనాత్మక అవగాహనను ప్రయోగాత్మక అభ్యాసం, వినూత్న బోధనా పద్ధతులతో అనుసంధానించడం ద్వారా పాఠశాల, యూజీ స్థాయిలలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేయడానికి దీనిని రూపొందించారు. తరగతి గది బోధనలో శాస్త్రీయ జిజ్ఞాస, క్రియాశీల అభ్యాసం, భావనాత్మక స్పష్టత, ప్రత్యక్ష ప్రయోగాలను ప్రోత్సహించడంపై దృష్టి సారించింది.

ఈ ఆర్పీడీపీ దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సంస్థల నుంచి విశిష్ట విద్యావేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులను ఒక చోట చేర్చింది. నిపుణుల ఉపన్యాసాలు, ప్రదర్శనలు, ముఖాముఖి ద్వారా, ఇందులో పాల్గొన్నవారు అధునాతన భౌతికశాస్త్ర భావనలు, ఆధునిక విద్యా సాంకేతికతలు, ఐసీటీ ఆధారిత బోధనా పద్ధతులు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాత్మక పద్ధతులు, సిమ్యులేషన్లు, సమర్థవంతమైన విద్యార్థి మూల్యాంకన వ్యూహాలపై విలువైన అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో విద్యుదయస్కాంత సిద్ధాంతం, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, సూపర్ కండక్టివిటీ, అయస్కాంతత్వం, అణు వికిరణం, స్వయంగా తయారు చేసుకునే (డీఐవై) ఫిజిక్స్ కిట్లు, వినూత్న తరగతి గది బోధనా పద్ధతులు, అభ్యసన మదింపు పద్ధతులు వంటి అనేక సమకాలీన అంశాలను చర్చించారు.

తొలిరోజు, గీతం సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎస్. అనంత రామకృష్ణ, విశిష్ట ఆచార్యులు ప్రొఫెసర్ బి.వి.ఆర్. టాటా, ప్రొఫెసర్ జి. రవికుమార్, ఐఐటీ మద్రాసు పూర్వ ఆచార్యుడు ప్రొఫెసర్ టి.ఎస్. నటరాజన్, ఐఐఎస్సీ బెంగళూరు ప్రొఫెసర్ విబోర్ సింగ్, బార్క్ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావు వంటి ప్రఖ్యాత భౌతికశాస్త్ర విద్యావేత్తలు, పరిశోధకులు ఉపన్యాసాలు, ముఖాముఖి నిర్వహించారు. అధునాతన భౌతిక శాస్త్ర భావనలు, వాటి వాస్తవ ప్రపంచ అనువర్తనాలు, సమర్థవంతమైన తరగతి గది, ప్రయోగశాల బోధనా పద్ధతులపై వారు చర్చించారు. విద్యార్థుల భాగస్వామ్యాన్ని, భావనాత్మక అవగాహనను మెరుగుపరచడానికి ప్రత్యక్ష ప్రయోగాలు, ప్రదర్శనలు, అనుకరణలు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రయోగాత్మక పద్ధతులను ఇందులో పొందుపరిచారు. చివరి రోజున, భౌతికశాస్త్ర విద్య, బోధనా పద్ధతులు, అభ్యసన మదింపుపై ఒక ప్రత్యేక సదస్సును హైదరాబాదులోని మానుకు చెందిన ప్రొఫెసర్ వనజ, హోమీ భాభా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ దీపా చారి, గీతం స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రిచా శర్మ సంయుక్తంగా నిర్వహించారు. పాఠశాల, యూజీ స్థాయిలలో భౌతికశాస్త్ర విద్యను బలోపేతం చేసే లక్ష్యంతో, ఈ సదస్సు అభ్యాసకుడి-కేంద్రీకృత బోధనా పద్ధతులు, తరగతి గదిలో భాగస్వామ్యం, అనుభవపూర్వక అభ్యసనం, ఫలితాధారిత మదింపు వ్యూహాలపై దృష్టి సారించారు. ఇందులో పాల్గొన్న భౌతికశాస్త్ర అధ్యాపకులు, తమ ప్రతిస్పందనలో, ఈ కార్యక్రమాన్ని ఎంతగానో ప్రశంసించారు. ప్రస్తుత విద్యా వాతావరణంలో భౌతికశాస్త్ర విద్యను మెరుగుపరచడానికి ఉన్నత భావనల పరిచయం, ప్రత్యక్ష ప్రయోగాలు, వినూత్న బోధనా పద్ధతులు అత్యవసరం అని వారు పేర్కొన్నారు. ప్రముఖ నిపుణులతో సంభాషించడానికి, వారి వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి ఒక ప్రత్యేక వేదికను అదించినందుకు వారు గీతం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని భౌతికశాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ జి.సాయిప్రీతి, డాక్టర్ టి.విశ్వం సమన్వయం చేశారు.




## సెంట్రింగ్ కార్మికులు వెంటనే తమ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలి

### భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు గుంజి శ్రీనివాస్

నాచారం (వాయిస్ టుడే): తాపీ మేస్త్రీలను అవమానించే విధంగా మాట్లాడిన సెంట్రింగ్ కార్మికులు వెంటనే తమ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సెంట్రింగ్ కార్మికుల వ్యాఖ్యలను నిరసిస్తూ సూర్య నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు గుంజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రీలు మల్లాపూర్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాపీ మేస్త్రీలు బ్రోకర్లు అంటూ మనోభావాలు దెబ్బ తినే విధంగా సెంట్రింగ్ కార్మికులు మాట్లాడటం ఎంతవరకు సమంజసం అని తీవ్రంగా మండిపడ్డారు. సెంట్రింగ్ కార్మికులు తమను సంప్రదించకుండా రేట్లు పెంచడం, పని బంద్ పెట్టడం వల్ల బిల్డింగ్ యాజమానులతో ఇబ్బంది పడవలసి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సెంట్రింగ్ కార్మికులు దిగివచ్చి పాత రేట్లకే పని నీకు కొనసాగించాలని, తమను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో ఈ నెల 8 న ఇందిరాపార్క్ వద్ద నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కార్యక్రమంలో మల్లాపూర్ భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు టీ నాగేశ్వరరావు, నరసింహం నరసింహం, బాలరాజు, గోవిందు, ధర్మారావు,గాంధీ, మున్నారావు,ఆంజనేయులు, దుర్గారావు, సతీష్, వీరయ్య కోటేశ్వరరావు, నరసయ్య,మురళి, నారాయణ,మని,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయ గణపతి దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ జూన్ 4(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని చింతల్ న్యూ వివేకానంద నగర్లో నూతనంగా నిర్మించిన శ్రీ విజయ గణపతి దేవాలయ మండల పూజ కార్యక్రమాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా ఈ ఆలయాన్ని ఇంత గొప్పగా నిర్మించిన స్థానిక ఆలయ కమిటీ సభ్యులకు మరియు కాలనీవాసులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియపరుస్తూ, ఆ వినాయకుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని ఆ స్వామి వారిని ఆకాంక్షించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు స్థానిక పూజారులు శాలువాతో సత్కరించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుచ్చి రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు దాస్ గౌడ్, విశాల్, అనిల్ కుమార్, బుచ్చిరెడ్డి, క్రాంతి కుమార్ స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## బీజేపీ సీనియర్ నాయకులు వరాల మహేష్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ చేరిన యెర్కల రాజు

కుత్బుల్లాపూర్ జూన్ 04(వాయిస్ టుడే): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వం, దేశభక్తి, అభివృద్ధి సంకల్పం నన్ను ఎంతో ప్రభావితం చేశాయి. గత పదేళ్లలో భారతదేశం ప్రపంచ వేదికపై మరింత బలమైన ఆత్మనిర్భరమైన అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడం ప్రతి భారతీయుడికి గర్వకారణం.పేదలు, రైతులు, యువత, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఇతర వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక ప్రజా సంక్షేమ పథకాలు సమాజంలో సానుకూల మార్పును తీసుకువచ్చాయి. సబ్ కా సాథ్ -- సబ్ కా వికాస్ -- సబ్ కా విశ్వాస్ సబ్ కా ప్రయాస్ అనే మోదీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో నేను భారతీయ జనతా పార్టీ వైపు ఆకర్షితుడనయ్యాను. ఈ నేపథ్యంలో,293 విభాగం బీజేపీ సీనియర్ నాయకులు వరాల మహేష్ కుమార్ సమక్షంలో యెర్కల రాజు భారతీయ జనతా పార్టీ లో చేరడం ఎంతో గర్వంగా భావిస్తున్నాను. దేశ అభివృద్ధి, సమాజ సేవ పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ -- 2047 లక్ష్య సాధనకు నా వంతు సహకారం అందిస్తాను. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తాను.జై శ్రీరామ్! వందే మాతరం! భారత్ మాతా కి జై! ఈ సందర్భం లో కార్యక్రమం లో సాయి కుమార్ , కంది శ్రీరాములు , నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎంసీ 295 బౌరంపేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బౌరంపేట్ గ్రామం బొడ్రాయి సర్కిల్‌లో మహా ధర్నా

కుత్బుల్లాపూర్ జూన్ 4(వాయిస్ టుడే ): గత రెండు సంవత్సరాలుగా బౌరంపేట పరిధి డ్రైనేజీ సమస్య 1. ఎస్సీ బస్తి పోచమ్మ గుడి 2. మల్లన్న కుంట కమాన్,3. చాకలి మన్నెమ్మ ఆకులపాడు ఇంటి మధ్య రోడ్డు, 4. ఇందిరమ్మ కాలనీ ఇండ్ల మధ్యలో, 5.ఆర్ కే ఫస్ట్ ఫేస్ లో వివిధ ప్రాంతాల్లో డ్రైనేజీ పొంగిపొర్లడం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు, వచ్చిందా ఇళ్లలో పాచి పని చేసుకునే పేదలు రోజు పని చేసుకుంటే గాని పొట్ట గడవలేని పరిస్థితి ఇంటి ముందు నుంచి విపరీతమైన దుర్వాసనతో పొంగిపొర్లుతుంటే ఆవాసనకు కడుపుకు నాలుగు మెతుకులు సంతృప్తిగా భోజనం చేయని పరిస్థితి ఇంటి నుంచి బయటకు అడుగు పెట్టలేనిస్థితి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులు సంవత్సరంల నుంచి ప్రజాప్రతినిదులు లేని పాలన వ్యవస్థ వారి అలసత్వానికి అధికారులను మేలుకోల్పడానికి సమస్య శాశ్వత పరిష్కారానికి బౌరంపేట గ్రామ ప్రజలతో కలిసి బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు గోనె మల్లారెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, నర్సింహా చారి, కొమ్ము ప్రశాంత్, బాల శ్రీకాంత్, దుగురు సత్యనారాయణ,వినోద్,మల్లేష్, మోహన్ రెడ్డి, కొమ్ము యాదయ్య మహిళలు పాల్గొన్నారు.




## స్ప్రింట్ డైగ్నోష్టిక్స్ ప్రధమ వార్షికోత్సవ కార్యక్రమం


కుత్బుల్లాపూర్ జూన్ 4(వాయిస్ టుడే ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ డివిజన్(జీడిమెట్ల డివిజన్) పరిధి సుచిత్ర చౌరస్తా వద్ద డా.భరత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్ప్రింట్ డైగ్నోష్టిక్స్ ప్రధమ వార్షికోత్సవ కార్యక్రమం లో పాల్గొని స్ప్రింట్ డైగ్నోష్టిక్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో సంజీవ్ రెడ్డి,వీరారెడ్డి,నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణా, పాపయ్య దొర, శ్రవణ్, శ్యామ్, శివ తదితరులు పాల్గొన్నారు.



## కర్దనూరులో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు (వాయిస్ టుడే): ముత్తంగి డివిజన్ పరిధిలోని కర్దనూరు గ్రామంలో గల సిద్ధార్థ కాలనీలో 65 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు గురువారం ఉదయం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. డివిజన్ పరిధిలోని ప్రతీ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, కుమార్, ఇంజనీరింగ్ విభాగం డి ఈ కృష్ణవేణి, ఏఈ ఫైజన్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం అమలులోకి రావడం అభినందనీయం: గోవర్ధన్ రెడ్డి



తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదుల రక్షణ చట్టం 2026 రాష్ట్ర అవతరణ దినోత్సవం నుంచి అమలులోకి రావడం అభినందనీయమని తెలంగాణ న్యామవాదుల జేఏసి రాష్ట్ర కన్వీనర్ పులిగారి గోవర్ధన్రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రి వర్గానికి ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సం దర్భంగా కవాడిగూడ జేఏసి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.రాష్ట్రంలో న్యాయవాదుల భద్రతకు భరోసా కల్పిస్తూ రూపొందించిన రక్షణ చట్టం అమలు అధికారికంగా నోటీఫై చేయడం శు భపరిణామమన్నారు. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ 41 జీవోను జారీ చేయడం హర్షనీయమన్నారు. ఈ చట్టం ప్రకారం న్యాయవాదులకు పోలీస్ రక్షణ, తప్పడు కేసుల నుంచి భద్రత, వేధింపులపై పిర్యాదులకు ప్రత్యేక యంత్రాంగం, బెదిరింపుల నుంచి రక్షణ కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు. న్యాయవాదులు తమ వృత్తి, దర్మానికి, చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే వారికూడా శిక్షలు ఉంటాయని ఆయన వివరించారు. న్యాయవాదులు బాధ్యతాయుతంగా తమ వృత్తిని గౌరవించి సమాజంలో న్యాయవాదులపై ఉన్న నమ్మకాన్ని వమ్ముచేయరని ఆశిస్తున్నామన్నారు. ఈ చట్టాన్ని స్వాగతిస్తూ ప్రభుత్వాన్ని అభినందనలు తెలియజేశారు.




## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు పుట్టిన రోజు సందర్భంగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆయనకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం హైదరాబాద్ లోని హరీష్ రావు నివాసానికి వెళ్లి ఎమ్మెల్యే జిఎంఆర్..ఆయనకు శాలువ కప్పి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. హరీష్ రావు పరిపూర్ణ ఆరోగ్యంతో, చిరకాలం ప్రజా సేవలో ఉండాలని ఆయన అభిలషించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు భాషా సంరక్షణే ధ్యేయంగా, అక్షర నీరాజనాలు పలుకుతూ...



ప్రపంచవ్యాప్తంగా ఉన్న కవి హృదయాలను ఒకే వేదికపైకి తీసుకువస్తున్న సంస్థ విశ్వ సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన "కనిపించని గాయం" కవితల పోటీలో ప్రముఖ జాతీయ కవి, రచయిత, అనువాదకుడు డా. పెరుక రాజు విజేతగా ముందు వరుసలో నిలిచారు. సమాజంలోనూ, మనుషుల మనసుల్లోనూ ఉన్న అనేక అంతర్మథనాలను, కంటికి కనిపించని సామాజిక వ్యక్తిగత గాయాలను తన కలం ద్వారా అక్షర రూపంలో ఆవిష్కరిస్తూ డా. పెరుక రాజు రచించిన కవిత విశేషంగా ఆకట్టుకుంది. ఈ పోటీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు కవులు, సాహిత్యాభిలాషుల నుంచి విశేష స్పందన లభించింది. అందిన వందలాది కవితల్లో భావతీవ్రత, శైలి, వస్తువు యొక్క ప్రాధాన్యత, సాహిత్య విలువలను ప్రమాణాలుగా తీసుకొని విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ జాతీయ కవి, రచయిత, అనువాదకుడు డా. పెరుక రాజు ప్రతిభను అభినందిస్తూ, విశ్వ సాహితీ కళావేదిక అధ్యక్షురాలు కె.రమావతి కార్యవర్గ సభ్యులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేశారు.



## మాజీ మంత్రివర్యులు హరీష్‌రావు కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ జూన్ 4(వాయిస్ టుడే): మాజీ మంత్రివర్యులు హరీష్ రావు పుట్టినరోజు పర్వదిన సందర్భంగా గచ్చిబౌలిలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ .. ఈ సందర్భంగా పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

వాయిస్

హైదరాబాద్
శుక్రవారం 5 జూన్ 2026



## కురుమ సంఘం సామాజిక భవన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తాం

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్ జూన్ 4(వాయిస్ టుడే ): 132 – జీడిమెట్ల డివిజన్ బీరప్ప నగర్ లోని బీరప్ప కామరాతి దేవాలయం సమీపంలో కురుమ సంఘం సామాజిక భవన నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పరిశీలించగా మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కురుమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పలు సామాజిక భవనాలను నిర్మించామని, కురుమ సంఘం సామాజిక భవనం పనులు ఇప్పటికే నిర్మాణ దశలో ఉన్నాయని, త్వరలోనే మిగిలిపోయిన పనులను పూర్తిచేసి అందరికీ అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఇంతకుముందు బీరప్ప స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షులు నార్ల కంటి బాలయ్య, మాజీ అధ్యక్షులు చంద్రయ్య, చైర్మన్ బి.నరసింహ, పెద్ద కురుమ జి.యాదయ్య సెల్వోజి జి. సత్తయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లు సాయి కుమార్, నార్లకంటి రామకృష్ణ, ఉపాధ్యక్షులు వి. యాదగిరి, చంద్రశేఖర్, ఈకే. శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి మహేందర్, సంయుక్త కార్యదర్శి ఎన్.శంకర్, కోశాధికారి ఎన్. జగదీష్ కుమార్, వైస్ చైర్మన్ బాలరాజు, మల్లేష్, సలహాదారులు ఎన్. నాగేష్, ఎన్.పెంటయ్య, కె. అంజయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.వేణు, కుల బాంధవులు నార్ల కంటి నరసింహ, నార్ల కంటి కుమార్, నార్ల కంటి ఎట్టయ్య, విష్ణు, బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సంపత్, కాలనీవాసులు వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణారెడ్డి, బాల మల్లేష్, కె. నిరంజన్, ఎన్. అశోక్, కె.చంద్రయ్య, జీడిమెట్ల డివిజన్ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టులో ఎబోలా కలకలం

### ఎబోలా అనుమానంతో ప్రయాణికున్ని గాంధీ ఆస్పత్రికి తరలింపు

సికింద్రాబాద్, జూన్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎబోలా అనుమానిత కేసు నమోదయింది. సుడాన్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన మహమ్మద్ (35) అనే వ్యక్తికి థర్మల్ స్క్రీనింగ్‌లో అధిక ఉష్ణోగ్రత నమోదవడంతో వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. విమానాశ్రయంలో నిర్వహించిన ప్రాథమిక పరీక్షల్లో సదరు వ్యక్తికి సుమారు 100 డిగ్రీల జ్వరం ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఎబోలా వైరస్ అనుమానంతో వెంటనే ప్రత్యేక వైద్య బృందం అతడిని గాంధీ ఆస్పత్రిలోని ఎబోలా ఐసోలేషన్ కేంద్రానికి తరలించింది. ప్రస్తుతం ఆ వ్యక్తి గాంధీ ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు. అతడి రక్త నమూనాలను సేకరించి ప్రత్యేక ప్రయోగశాలకు పరీక్షల నిమిత్తం పంపించినట్లు ఎబోలా స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సునీల్ కుమార్ మరియు గాంధీ ఎబోలా నోడల్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు. పరీక్షల ఫలితాలు వచ్చిన తర్వాతే ఎబోలా వైరస్ సోకిందా లేదా అనే విషయంపై స్పష్టత వస్తుందని వైద్యాధికారులు పేర్కొన్నారు. కాగా, రాష్ట్ర ఆరోగ్య శాఖ పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూ అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టింది. విమానాశ్రయాల్లో స్క్రీనింగ్ ప్రక్రియను మరింత కట్టుదిట్టం చేసినట్లు అధికారులు వెల్లడించారు.




## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

### విద్యార్థి దశ నుంచే భారత రాజ్యాంగం బోధనను తప్పనిసరి చేయాలి

### విజ్ఞాన దర్శని ఫౌండర్ రమేష్

సికింద్రాబాద్, జూన్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచన విధానాన్ని పెంపొందించే పాఠ్యాంశాలను బోధించాలని, మత, కుల విభేదాలను ప్రోత్సహించే అంశాలను పాఠ్యపుస్తకాల నుంచి తొలగించాలని విజ్ఞాన దర్శని వ్యవస్థాపకులు, ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ మాజీ అధ్యక్షుడు రమేష్ అన్నారు. అలాగే విద్యార్థి దశ నుంచే భారత రాజ్యాంగం బోధనను తప్పనిసరి చేయాలని సూచించారు. ఈ మేరకు గురువారం భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఓంకార్ భవన్‌లో రాష్ట్రస్థాయి విద్యా--వైజ్ఞానిక శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు 100 మంది విద్యార్థి ప్రతినిధులు ఈ శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు. మూడు రోజుల పాటు కొనసాగే ఈ తరగతుల్లో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, విద్యార్థి ఉద్యమాల చరిత్ర, భారత చరిత్ర, శాస్త్రీయ విద్యావిధానం, మూఢనమ్మకాలపై అవగాహన, నాయకత్వ లక్షణాల పెంపుదల తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా "వైజ్ఞానిక ఆలోచన" అంశంపై ప్రసంగించిన రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వాలు విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందించాల్సిన సమయంలో మత, కుల విభేదాలను పెంచే పాఠ్యాంశాలను ప్రవేశపెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచనా శక్తి తగ్గిపోతుందని అన్నారు. ప్రపంచం సాంకేతికంగా ఎంతో ముందుకెళ్తున్నప్పటికీ, భారతదేశంలో మూఢనమ్మకాలు పెరుగుతున్నాయని, విజ్ఞాన ఆధారిత ఆలోచనలకు ప్రాధాన్యం తగ్గుతోందని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో శాస్త్రీయ దృక్పథానికి ప్రాధాన్యం కల్పించేందుకు మేధావులు, విద్యావేత్తలు, ప్రజాసంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి, రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చండ్లాపురం మధు, సూరి, వెంకట్, గణేష్, సహాయ కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ జిల్లాల విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాలా బాధితులకు అండగా నిలిచిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరమేశ్వర్ రెడ్డి

### బాధితులతో కలిసి ఎం ఎం సి కమిషనర్‌ను కలిసిన పరమేశ్వర్ రెడ్డి

### ”ఏ ఒక్కరికీ నష్టం లేకుండా నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణం” – హామీ

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ): ఉప్పల్‌లోని నాలా బాధితులకు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిలి అండగా నిలిచారు. ఏ ఒక్కరికీ నష్టం కలుగకుండా ఉండేందుకు లిబాధితుల పక్షాన నిలబడిలి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు.

ఉప్పల్‌లోని లికావేరి నగర్ నుంచి నల్ల చెరువు వరకులి నాలాకు రెండు వైపులా లిరిటర్నింగ్ వాల్ నిర్మాణం కోసం ఎస్ ఎన్ డి పి కింద రూ.18 కోట్ల నిధులు మంజూరయ్యాయి. దీంతో నాలాకు ఇరువైపులా ఉన్న కావేరి నగర్, న్యూ భరత్ నగర్, హనుమాన్ నగర్, సౌత్ స్వరూప్ నగర్ తదితర కాలనీవాసులకు మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చారు. నాచారం పెద్ద చెరువు నుండి ఉప్పల్ నల్ల చెరువు వరకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ ( ఎస్ డబ్ల్యూ డి) నిర్మాణం చేపట్టనున్నట్లు, స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్లాన్ కారణంగా ఆస్తులు ప్రభావితమవుతాయని నోటీసులో పేర్కొన్నారు.



**బాధితుల ఆవేదన:** మున్సిపల్ నోటీసులతో కాలనీవాసులంతా భయభ్రాంతులయ్యారు. బుధవారం పరమేశ్వర్ రెడ్డిని ఆశ్రయించి, బి”ఎన్నో ఏళ్లుగా ఇక్కడే నివాసం ఉంటున్నాం. రిటర్నింగ్ వాల్ నిర్మాణంతో ఉన్న ఇళ్లు పోయి రోడ్డున పడతాం. మమ్మల్ని కాపాడండి” అని వేడుకున్నారు.

**పరమేశ్వర్ రెడ్డి చొరవ:** దీనిపై వెంటనే స్పందించిన పరమేశ్వర్ రెడ్డి ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. గురువారం బాధితులను తీసుకుని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిశారు. ” ఎస్ ఎన్ డి పి పనులతో ఏ ఒక్కరికీ నష్టం లేకుండా చూడాలి. ఏ ఒక్క ఆస్తి పోకుండా ప్రత్యామ్నాయం చూడాలి” అని కమిషనర్ గారిని కోరారు.

**కమిషనర్ హామీ:** ”ఏ ఒక్కరికీ నష్టం లేకుండా, ఏ ఒక్క ఆస్తి పోకుండా చూస్తాం” అని లికమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిలి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోలి ఉప్పల్, కావేరి నగర్, నార్త్ స్వరూప్ నగర్, సౌత్ స్వరూప్ నగర్, న్యూ భారత్ నగర్ కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.”

ప్రజల కన్నీరు తుడవడమే నా బాధ్యత..

అభివృద్ధి పేరుతో పేదల ఇళ్లు కూల్చనివ్వం. అందరికీ న్యాయం జరిగేలా చూస్తాం” అని పరమేశ్వర్ రెడ్డి భరోసా ఇచ్చారు.



రాష్ట్ర శాసనసభ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్‌కి వికారాబాద్‌కి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిలతో పాటు వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య , ఉప్పల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, నేమూరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. – ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## డాక్టర్ బాబు జగ్జీవన్ విగ్రహం బిస్మెంట్ కూల్చిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోని తక్షణమే మర్మతులు చేపట్టాలి

### – భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):– డాక్టర్ బాబు జగ్జీవన్ గారి విగ్రహం వద్ద బిస్మెంట్ కూల్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ తక్షణమే వెంటనే మర్మతులు చేపట్టాలని దళిత సంఘాల పక్షాన డిమాండ్ చేస్తు పట్టణ ఎస్సై కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం పరిసరాలను పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచడం సంబంధిత అధికారుల బాధ్యత. కాబట్టి మున్సిపల్ అధికారులు వెంటనే స మరమ్మతులు చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు.భువనగిరి మున్సిపల్ చైర్మన్ భువనగిరి ఆర్డీవో , భువనగిరి ఎమ్మార్వో భువనగిరి మున్సిపల్ కమిషనర్ భారత మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్దకు విచ్చేసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య,వీ=రూా రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ ంఎ సెల్ జిల్లా అధ్యక్షులు కకునూరి మహేందర్,బాణోత్ భాస్కర్ నాయక్ కుతడి సురేష్, జాలిగం శివ, బండారు శివశంకర్, చుక్క స్వామి, సందేలా సుధాకర్, ఆనంపట్ల బలస్వామి, బట్టు ప్రేమ కుమార్,కాశపక మహేష్,బొల్లాపెల్లి అశోక్, బట్టు సందీప్, బర్రె క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బోట్ల విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ జూన్ 04(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాగిలాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోట్ల విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అమర ముత్యం రెడ్డి, బహదూర్‌పల్లి మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రజా పాలన

### ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాల్గొనండి సమస్యలు పరిష్కరించుకోండి

### భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్



(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):– భువనగిరి పట్టణంలోని వివిధ వార్డులలో నిర్వహించబడుతున్న వార్డు సభ కార్యక్రమములలో భాగంగా వార్డు నం.12, 13లలో ముఖ్యఅతిథిగా భువనగిరి గౌరవ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ కే.చంద్ర ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వార్డు సభ్యులు తోటకూర విజయలక్ష్మి వెంకటేష్, గుర్రాల సంతోష శ్రీనివాస్ ల అధ్యక్షతన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా బోనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ముగింపు సభలలో పట్టణ ప్రజలకు సాలిడ్ వేస్ట్, మేనేజిమెంట్ రూల్స్, 2026, జల్ సంచయ్ -- జల్ భగీరత పథకం క్రింద ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టుట, మురికి కాలువల శుభ్రం చేయుట,పూడిక తీయు పనులు, వర్షాకాల సంసిద్ధత పై కార్యాచరణ ప్రణాళిక, మంచి నీటి సరఫరా నిర్వహణ, నీరు నిలువ ప్రాంతాల నివారణ పారిశుద్ధ్యం, రోడ్ల నిర్వహణ, వీది దీపాలు, మొక్కలు, పర్యావరణ సంరక్షణ కార్యక్రమములు, ఫిర్యాదుల పరిష్కారం వంటి పలు అంశాలపై అవగాహన కల్పించుటకు గాను వార్డు సభలలో చర్చించ వలసిన అవసరం ఉన్నదన్నారు. ప్రజలందరూ కూడా ఇట్టి విషయాలలో అవగాహన పెంచుకొని ఇట్టి పనులను వార్డులలో చేపట్టాలని ఆమె సూచించారు. అంతేకాకుండా ఇట్టి నాలుగు రోజులలో షెడ్యూల్ ప్రకారం ప్రతి రోజు 10 వార్డుల చొప్పున చివరి రోజున 5 వార్డులలో వార్డు సభలు నిర్వహించవబడుతాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, మహిళా సంఘాల వారు, వార్డు ప్రజలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పాల్గొన్న వారి కృషి వల్ల తెలంగాణా ఏర్పాటు

### – బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నిసంగి విద్యాసాగర్

(యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. వాయిస్ టుడే ప్రతినిధి ):– యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి దశ ఉద్యమంలో పాల్గొన్న ఊట్కూరి దామోదర్ గౌడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ ని పులి మామిడి బాల కృష్ణ రెడ్డి కని ఘనంగా సన్మానించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు నిసంగి విద్యాసాగర్. తెలంగాణ సాధన తొలి దశ ఉద్యమం పాల్గున్న 1969 లో పీడీ యాక్ట్ క్రింద జైలుపాల్ కావడం ఉద్యమం కు సంది పల్కిందని తెలిపారు.ఈ సందర్భంగా వారికీ సన్మానం చెయ్యడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మేడబోయిన యాదగిరి, సుదగాని శంకర్ గౌడ్, పడాల శ్రీనివాస్ పటేల్, గోదా వెంకటేశ్వర్లు, బొబ్బిరి హరి నాథ్ గౌడ్, బొమ్మ వెంకటేష్ ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.

# సికింద్రాబాద్ భారీ చోరీ కేసు ఛేదించిన మార్కెట్ పోలీసులు

## గోవాలో అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్, రూ.82 లక్షల నగలు స్వాధీనం



సికింద్రాబాద్, జూన్ 4 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ పరిధిలో ఇటీవల జరిగిన భారీ చోరీ కేసును మార్కెట్ పోలీస్ స్టేషన్ పోలీసులు ఛేదించి, గోవాలో నిందితుడిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి దాదాపు రూ.82 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్కాజ్‌గిరి జోన్ డీసీపీ శ్రీధర్ వివరాలు వెల్లడించారు. పాట్ మార్కెట్ ప్రాంతానికి చెందిన 'శ్రీ సాయి బులియన్ జ్యువెలరీ షాప్' ఉద్యోగి సందీప్ రఘునాథ్ చవాన్ మే 27న మార్కెట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తాను విధుల్లో ఉన్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి, చెక్క పెట్టెలో భద్రపరిచిన బంగారం, వెండి ఆభరణాలను దోచుకెళ్లినట్లు పేర్కొన్నాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దొంగిలించబడిన ఆస్తిలో 576 గ్రాముల బంగారు ఆభరణాలు, స్వచ్ఛమైన బంగారం, 900 గ్రాముల వెండి ఉన్నట్లు గుర్తించారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.82 లక్షలుగా అంచనా వేశారు.

### గోవాలో నిందితుడి అరెస్ట్

కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడి ఆచూకీని గుర్తించారు. జూన్ 1న ఉత్తర గోవాలోని కలంగుట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిందితుడు మనోజ్ సింగ్ (28)ను అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీకి చెందిన మనోజ్ సింగ్ వద్ద నుంచి దొంగిలించబడిన మొత్తం బంగారు, వెండి ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

### 19 కేసుల్లో నిందితుడు

విచారణలో మనోజ్ సింగ్ ఒక అంతర్రాష్ట్ర అలవాటు దొంగ అని తేలింది. ఢిల్లీలోనే అతనిపై 19 దొంగతనం కేసులు నమోదై ఉండగా, పలు కేసుల్లో నాన్-బైలబుల్ వారెంట్లు కూడా పెండింగ్‌లో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. గతంలో తీహార్ జైలులో శిక్ష కూడా అనుభవించినట్లు గుర్తించారు. అతని అరెస్ట్ విషయాన్ని ఢిల్లీ పోలీసులకు తెలియజేసినట్లు అధికారులు తెలిపారు.

### పోలీసు బృందానికి ప్రశంసలు

మల్కాజ్‌గిరి సీపీ బి.సుమతి ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, డీసీపీ చ. శ్రీధర్ పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ విజయవంతమైంది. ఏసీపీ వి. యాదగిరి రెడ్డి, మార్కెట్ ఇన్‌స్పెక్టర్ వి. రాంచందర్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం కేసును వేగంగా ఛేదించడంతో ఉన్నతాధికారులు అభినందించారు.

**ప్రజలకు సూచనలు :** ఇళ్లలో విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని, సీసీటీవీ కెమెరాలు, సెంట్రల్ లాకింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. అపార్ట్‌మెంట్‌లు, కాలనీల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.



## కోకాపేటలోని దొడ్డి కొమురయ్య ఆత్మగౌరవ భవనం ఎవ్వరికీ లీజ్‌కు ఇవ్వలేదు

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఐలయ్య కురుమ

హైదరాబాద్, జూన్ 04: గత కొంత కాలంగా దుష్టశక్తులు, సంఘం వ్యతిరేక శక్తులు, అజ్ఞానులు కొంత మంది తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘంపై బడా నేతలపై సోషల్ మీడియాలో చేస్తున్న ఆరోపణలు, విమర్శలను ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ తిప్పికొట్టారు. ఈ సందర్భంగా గురువారం కోకాపేటలోని ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర కురుమ విద్యార్థుల హాస్టల్ ట్రస్ట్ భవన్, దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మగౌరవ భవనం ప్రాంగణంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కురుమ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కొంత మంది చేస్తున్న తప్పుడు ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అలాగే కురుమల ఆరాధ దైర్యం శ్రీ శ్రీ శ్రీ బీరప్ప స్వామి సాక్షిగా ఈ భవనం ఎవ్వరికీ ఎలాంటి లీజుకు ఇవ్వలేదని ఆయన వివరణ ఇచ్చారు. తాను ఎమ్మెల్యేగా గెలుపోందేందుకు రాష్ట్ర కురుమలు సహకరించారని, కింది స్థాయి నుంచి ఎమ్మెల్యేగా ఎదిగానని పలు ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. కాని తనపై సంఘం పెద్దలపై ఆరోపణలు, విమర్శలు చేయడం తగదని, ఇక నుంచి అవి మానుకుని సంఘానికి, కురుమలకు సేవలు అందించాలని ప్రభుత్వ విప్ ఐలయ్య సూచించారు. ఎంతో ఆసక్తికరంగా జలిగిన ఈ ప్రెస్ మీట్ లో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం కురుమ, కురుమ రాష్ట్ర నాయకులు కొలుపుల నరసింహ, జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షుడు కంకాల శ్యామ్ కురుమ, రాష్ట్ర బీసీ సంఘం నేత గొరిగే కృష్ణ కురుమ, షెపర్డ్ ఇంటర్నేషనల్ సంస్థ తెలంగాణా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు బూర్గడ్డ నగేష్ కురుమ, కోశికె శ్రీనివాస్ రావు కురుమ, ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల సంఘం నేత డాక్టర్ కె.ఎలెందర్, మణికొండ కార్పొరేటర్ ముత్యాలు, చల్లాపూర్ కార్పొరేటర్ శ్రీశైలం, కార్పొరేటర్ కె పోచన్న, ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బి. భాస్కర్, ఎన్. మల్లేష్, మణికొండ కురుమ సంఘం మండల అధ్యక్షులు డి భాస్కర్, కే. కుమార్, తదితర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచితంగా వేద విద్య...



హైదరాబాద్, జూన్ 04: శ్రీశ్రీశ్రీ వైష్ణవి దేవి వేద విద్యా పీఠం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేద విద్యను ఉచితంగా అభ్యసింపబడునని జాతీయ జ్యోతిష్య రత్న పురస్కార గ్రహిత, జ్ఞాన ప్రబోధానంద సరస్వతి దైవజ్ఞాలు, బ్రహ్మశ్రీ సురోజు ఉపేంద్ర ఆచార్యులు అన్నారు. గురువారం కాచిగూడలో విలేకరులతో ఉపేంద్ర దీక్షితులు మాట్లాడుతూ.. 12 సంవత్సరాల నుండి 25 సంవత్సల విశ్వబ్రహ్మణ యువతి, యువకులకు ఈ వేద విద్యను ఉచితంగా నేర్పించబడునని వెల్లడించారు. గత 25 యేండ్లుగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పురోహితం, జ్యోతిష్య సేవలను అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల యువత వివరాలకు సెల్ : 7396235319, 8301320859లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.


## రెడ్డి ఉమెన్స్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



హైదరాబాద్, జూన్ 04: రాజా బహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ కోర్సుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. డాక్టర్ జె. అచ్యుతదేవి తెలిపారు. గురువారం నారాయణగూడ లోని కళాశాలలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... 73 ఏళ్లుగా మహిళా సాధికారతకు మారుపేరుగా నిలిచిన కళాశాల నాక్ 5వ సైకిల్లో 'ఏ' గ్రేడ్ సాధించి రాష్ట్రంలోనే మొదటి కళాశాలగా ఆర్ బీవిఆర్ఆర్ కళాశాల గుర్తింపు పొందిందని తెలిపారు. లైఫ్ సైన్స్, కామర్స్, ఆర్ట్స్, ఫిజికల్ సైన్సెస్ విభాగాలలో 18 అండర్ గ్రాడ్యుయేట్ (యుజి) కోర్సులను అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కొత్తగా బీఎస్సీ ఇన్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్ కోర్సును ప్రారంభించినట్లు ఆమె పేర్కొన్నారు. కళాశాలలో వీ-హబ్, టి-హబ్, టీజీఏఐసీ లతో భాగస్వామ్యం కుదుర్చుకుని విద్యార్థులలో ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక ప్లేస్మెంట్ సెల్ ద్వారా ప్లేస్మెంట్ డ్రైవ్ లు, శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తూవిద్యార్థుల ఉపాధి నైపుణ్యాలను పొందిస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా గ్రాడ్యుయేట్లైన విద్యార్థినీలకు ఉన్నతమైన కేరీర్ అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థినీలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# కూటమి రాజకీయాలు వేడెక్కాయి

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికలకు బీజేపీకి ఆర్పీఐ(ఏ) మద్దతు



హైదరాబాద్, జూన్ 04: తెలంగాణలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో పొత్తు పెట్టుకుని సంయుక్తంగా పోటీ చేసేందుకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే) ప్రణాళికలతో ముందుకు వెళ్తోందని కేంద్ర సాంఘిక న్యాయ, సాధికారత శాఖ సహాయ మంత్రి, ఆర్పీఐ(ఏ) జాతీయ అధ్యక్షుడు రామ్‌దాస్ అథవాలే తెలిపారు. కర్ణాటకలోని గుల్బర్గాలో జరిగిన పార్టీ కీలక నాయకుల సమావేశంలో అథవాలే మాట్లాడుతూ.. తెలంగాణ వ్యాప్తంగా జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీఏ)ని బలోపేతం చేయాలని, క్షేత్రస్థాయిలో దాని ప్రభావాన్ని విస్తరించాలని నొక్కి చెప్పారు. ఈ సందర్భంగా, ఆర్పీఐ(ఏ) జాతీయ కార్యదర్శి పేరం శివ నాగేశ్వరరావు గౌడ్, కేంద్ర మంత్రి రామ్‌దాస్ అథవాలేతో సమావేశమై తెలంగాణ రాజకీయ పరిస్థితి, స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్రంలో ఎన్డీఏ ఉనికిని విస్తరించే అవకాశాలపై కూలంకషంగా చర్చించారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, తెలంగాణ వ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి పట్టణ కేంద్రాల వరకు ఎన్డీఏ కూటమిని బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతను అథవాలే నొక్కి చెప్పారు. ప్రజా సమస్యలను సమిష్టిగా పరిష్కరించి, రాష్ట్రంలో ఒక బలమైన ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదగాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

దళితులు, వెనుకబడిన తరగతులు (బీసీలు), ఇతర అణగారిన వర్గాల సంక్షేమానికి, సాధికారతకు ఆర్పీఐ(ఏ) కట్టుబడి ఉందని అథవాలే పునరుద్ఘాటించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం, సామాజిక న్యాయ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం కోసం పనిచేస్తూనే, తమ పార్టీ బీజేపీతో సమన్వయం కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ వ్యాప్తంగా ఆర్పీఐ(ఏ) సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయాలని కేంద్ర మంత్రి పార్టీ నాయకులకు సూచించారు.

ఈ సమావేశానికి టి. రాజ్‌కుమార్ తో పాటు కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఎన్డీఏ కూటమిని బలోపేతం చేయడం, పార్టీ సభ్యత్వాన్ని విస్తరించడం, ప్రజా ఉద్యమాలను నిర్వహించడం, స్థానిక సంస్థల ఎన్నికలకు వ్యూహాలను రూపొందించడం వంటి అంశాలపై చర్చలు జరిగాయి.

రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పార్టీ ఉనికిని విస్తరించేందుకు ఒక ప్రత్యేక సంస్థాగత కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆర్పీఐ(ఏ) తెలంగాణ విభాగం ప్రకటించింది. మున్సిపల్ ఎన్నికల కోసం బీజేపీతో ఎన్నికల సమన్వయంపై త్వరలో అధికారిక చర్చలు జరిగే అవకాశం ఉందని పార్టీ నాయకులు తెలిపారు. తెలంగాణలో మారుతున్న రాజకీయ వాతావరణంలో ఎన్డీఏ కూటమి ప్రభావాన్ని పెంచే దిశగా గుల్బర్గా సమావేశం ఒక కీలక ముందడుగు కాగలదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

### ఉచితంగా వేద విద్య...

హైదరాబాద్, జూన్ 04: శ్రీశ్రీశ్రీ వైష్ణవి దేవి వేద విద్యా పీఠం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేద విద్యను ఉచితంగా అభ్యసింపబడునని జాతీయ జ్యోతిష్య రత్న పురస్కార గ్రహిత, జ్ఞాన ప్రబోధానంద సరస్వతి దైవజ్ఞాలు, బ్రహ్మశ్రీ సురోజు ఉపేంద్ర ఆచార్యులు అన్నారు. గురువారం కాచిగూడలో విలేకరులతో ఉపేంద్ర దీక్షితులు మాట్లాడుతూ.. 12 సంవత్సరాల నుండి 25 సంవత్సల విశ్వబ్రహ్మణ యువతి, యువకులకు ఈ వేద విద్యను ఉచితంగా నేర్పించబడునని వెల్లడించారు. గత 25 యేండ్లుగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పురోహితం, జ్యోతిష్య సేవలను అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల యువత వివరాలకు సెల్ : 7396235319, 8301320859లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.



## విద్యా వైద్యరంగాలను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలి

### ప్రజా సమస్యలపై నగరంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తాం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

సికింద్రాబాద్, జూన్ 04 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యా వైద్య రంగాలను పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. విద్యారంగంలో ప్రైవేటు కార్పొరేట్ సంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య వైద్య రంగాలు, కార్పొరేట్ సంస్థలను నియంత్రించలేకపోతున్నారని పేద మధ్యతరగతి ప్రజల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తూ ఆర్థిక ఇబ్బందులను సృష్టిస్తున్నారని తెలిపారు. రేషన్ కార్డుల ద్వారా ఒక్కొక్కరికి ఆరు కిలోల బియ్యం కాకుండా పది కిలోలు ఇవ్వాలని అదేవిధంగా గతంలో ఇచ్చిన మాదిరిగా 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఇల్లులేని నిరుపేదలకు 120 గజాల స్థలం కేటాయించాలన్నారు. స్థలమున్నవారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులకు స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు భర్తీ చేయకపోవడం విచారకరమన్నారు. వెంటనే ఖాళీలన్నీ భర్తీ చేసి నిరుద్యోగాన్ని నిర్మూలించాలన్నారు అర్హులందరికీ పింఛన్లను పెంచాలన్నారు. ఈ డిమాండ్ల అన్నింటిని జూన్, జూలై, ఆగస్టు మూడు నెలలపాటు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపెనునిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు విద్యాలయాలు, రేషన్ దుకాణాలుసందర్శించిఅట్టి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తామన్నారు. మూడు నెలల అనంతరం ప్రజా సమస్యల పై తమ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.




## ఖైరతాబాద్‌లో కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్‌కు ఘన సన్మానం

కూకట్‌పల్లి, జూన్ 4(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ కి అభినందనల వెల్లువ కొనసాగుతోంది. ఈ సందర్భంగా స్పీక్ (సొసైటీ ఫర్ పొలిటికల్ ఎంపవర్మెంట్ విత్ యాక్షనబుల్ నాలెడ్జ్) సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అన్నే సత్యనారాయణ, డాక్టర్ గోపాలం విద్యాసాగర్, అట్టేపల్లి రామప్రభు నేతృత్వం వహించారు. కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ తో పాటు వైస్ చైర్మన్ పరుచూరి మురళి గారిని కూడా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కమ్మ సంఘాల ప్రతినిధులు పాల్గొని వారికి అభినందనలు తెలియజేశారు. కార్పొరేషన్ ద్వారా కులంలోని పేదలకు ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మురళీకృష్ణ, సాయిబాబా చౌదరి, తూము వినయ్, దోనేపూడి చక్రపాణి, వాసిరెడ్డి నరేష్, మన్నె నాగమల్లేశ్వరి, చిట్టి వీరయ్య, రమేష్, విజయ సారధి, తార్నాక కమ్మ సంఘం సభ్యులు డాక్టర్ హరి చౌదరి, కొణిదల లక్ష్మీనారాయణ, ఉపేంద్ర, మల్లిబాబు, వీరబాబు, వాసు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మూసాపేట్ పోచమ్మతల్లి - ఎల్లమ్మతల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

కూకట్ పల్లి : జూన్ 4(వాయిస్ టుడే): ముస్కిపేట్ (మూసాపేట్) గూడ్స్ షెడ్ రోడ్‌లోని శ్రీ శ్రీ శ్రీ పోచమ్మతల్లి--ఎల్లమ్మతల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పూజా కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు యంజాల పద్మయ్య, తూము శైలేష్ కుమార్, తూము శ్రవణ్ కుమార్, తూము అశోక్ కుమార్,తూము సాగర్, రఘువీర్ సింగ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం వారు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జిల్ల అనంతరావు, జిల్లా జీత్ రావు,జిల్ల ప్రభాకర్ రావు, జిల్ల బాబురావు, జిల్ల వెంకటేష్, జిల్ల సంజీవ్, , జిల్ల మధు, జిల్ల వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
శుక్రవారం 5 జూన్ 2026

## టిఆర్ఎస్ జెండా పండుగ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

### వరంగల్, హనుమకొండ జిల్లాల టిఆర్ఎస్ ఇన్చార్జి డాక్టర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు



హనుమకొండ, జూన్ 04: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. జూన్ 2న వరంగల్, హనుమకొండ జిల్లాల్లో ఘనంగా నిర్వహించిన టీఆర్ఎస్ జెండా పండుగ కార్యక్రమాల విజయవంతానికి సహకరించిన పార్టీ నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలంగాణ ప్రజలందరికీ టీఆర్ఎస్ వరంగల్, హనుమకొండ జిల్లాల ఇన్‌చార్జి డాక్టర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ స్వాభిమాన పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన, రైతు సంక్షేమం, యువత భవిష్యత్ అభివృద్ధే టీఆర్ఎస్ లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని విమర్శించారు. రైతు కష్టానికి తగిన గౌరవం, ఆదాయం లభించే విధంగా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత ప్రకటించిన "పాంచజన్యం" అజెండాను అమలు చేస్తామని తెలిపారు. ఇందులో ఉచిత, నాణ్యమైన విద్య, అందరికీ అందుబాటులో వైద్యం, రైతే రాజు అనే సంక్షేమ విధానాలు, యువతకు ఉపాధి అవకాశాలు, సామాజిక న్యాయం ఆధారంగా సమాన అవకాశాలు కల్పించడం ప్రధాన లక్ష్యాలుగా ఉంటాయని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరవీరులు చేసిన త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఒక సమగ్ర, సమానత్వ తెలంగాణ నిర్మాణం కోసం టీఆర్ఎస్ ఉద్యమిస్తోందన్నారు. "సామాజిక తెలంగాణ" సాధనే తమ అంతిమ లక్ష్యమని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పార్టీ కార్యాచరణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో టీఆర్ఎస్ సిద్ధాంతాలు, పాంచజన్యం అజెండాను ఇంటింటికీ తీసుకెళ్లేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు.

## వెటా కార్యక్రమాలకు మంత్రి సీతక్కకు ఆహ్వానం



తొర్రూరు, జూన్ 4 వాయిస్ టుడే : మహిళల సాధికారత కోసం కొన్ని ఏళ్లుగా కృషి చేస్తున్న వెటా సంస్థ కార్యక్రమాలకు హాజరుకావాలని సంస్థ అధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి రాష్ట్ర మంత్రి సీతక్కకు ఆహ్వాన పత్రిక అందించారు. గురువారం హైదరాబాదులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఝాన్సీ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు.వేటా ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను మంత్రికి వివరించారు.జూన్ నెలలో ప్రారంభం కానున్న ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ ఆఫ్ ఇండియా ( వెటా ) కార్యక్రమాలు ఇండియాలో సైతం విస్తృతంగా కొనసాగిస్తామని ఝాన్సీరెడ్డి తెలిపారు. మహిళల సాధికారత, స్వయం ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి మరియు సామాజిక చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఝాన్సీ రెడ్డి తెలిపారు.మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలపడేలా పలు అవగాహన కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు మరియు సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అలాగే కార్యక్రమ ప్రారంభోత్సవానికి హాజరై విజయవంతం చేయాలని మంత్రి సీతక్క గారిని ఆహ్వానించారు. ఈ భేటీలో మహిళా సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, యువత సాధికారత తదితర అంశాలపై కూడా చర్చించారు.




## పట్టణాభివృద్ధికి సహకరించాలి

### మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్

తొర్రూరు, జూన్ 4 వాయిస్ టుడే : పట్టణాభివృద్ధికి అందరూ సహకారం అందించాలని మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం డివిజన్ కేంద్రంలోని కూరగాయల అంగడి స్థలంలో 1, 2, 3 వార్డుల వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ మాట్లాడుతూ వర్షా కాలంలో నీటి నిల్వలు లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,తడి పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని కోరారు.200 చదరపు గజాల స్థలంలో ఇల్లు నిర్మాణం చేసే వారు తప్పకుండా ఇంకుడు గుంత నిర్మాణం చేయాలని, ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలని సూచించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో మునిసిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్, కౌన్సిలర్లు భూసాని జయమ్మ ఉప్పలయ్య, తూర్పాటి రవి, వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక, ఐసిడిఎస్ సూపర్ వైజర్ విజయ, మేనేజర్ కట్టస్వామి వార్డు ఆఫీసర్లు పట్టాభి, కనకరాజు, రాంబాయి, వెంకన్న,ఉమేష్, మీనేశ్వర్, ముస్తాఫా, రవిందర్, పవన్ కళ్యాణ్, స్థానికులు పాల్గొన్నారు.



## భైంసా పట్టణంలోని కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్04: నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భైంసా అర్బన్ మరియు భైంసా రూలర్ కు సంబంధించిన లబ్ధిదారులకు మొత్తం 185 చెక్కులను ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివాహ ఖర్చుల భారం తగ్గించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాలు సమాజంలోని పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# మ్యూల్ అకౌంట్స్ ద్వారా సైబర్ నేరగాళ్లతో చేతులు కలిపిన ఐదుగురు నిందితుల అరెస్ట్

### 8.18 కోట్ల రూపాయల లావాదేవీలు గుర్తింపు

### నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్




నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 04 : నిర్మల్ జిల్లా. డబ్బు ఆశతో తమ బ్యాంకు ఖాతాలు, ఏటీఎం కార్డులు, చెక్‌బుక్స్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలను సైబర్ నేరగాళ్లకు అప్పగించి ఆన్‌లైన్ మోసాలకు సహకరించిన ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.లోకేశ్వరం, సోన్ మండలాలకు చెందిన ఈ ఐదుగురు నిందితుల ఖాతాల ద్వారా సుమారు లి8.18 కోట్లలి రూపాయలకు పైగా లావాదేవీలు జరిగినట్లు విచారణలో వెలుగులోకి వచ్చింది.

కేసు వివరాల ప్రకారం, నిందితులు 2024 సంవత్సరం నుంచి తమ పేర్లతో పాటు వ్యాపార సంస్థల పేర్లపై వివిధ బ్యాంకుల్లో కరెంట్ ఖాతాలు ప్రారంభించి, వాటికి సంబంధించిన ఏటీఎం కార్డులు, చెక్‌బుక్స్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలను సైబర్ నేర ముఠాలకు అందజేశారు.

దేశంలోని పలు రాష్ట్రాల్లో అమాయకులను ఆన్‌లైన్ మోసాలకు గురిచేసి సంపాదించిన డబ్బును ఈ ఖాతాల ద్వారా స్వీకరించి, అనంతరం ఇతర ఖాతాలకు బదిలీ చేస్తూ నేరగాళ్లు డబ్బు జాడను దాచిపెట్టేవారు.ఇందుకు ప్రతిఫలంగా ఖాతాదారులు కమీషన్లు పొందినట్లు విచారణలో తేలింది. విచారణలో నిమ్మ గజేందర్‌పై 9, మగ్గిడి నవీన్‌పై 28, మగ్గిడి మహేందర్‌పై 5, మేకల నిఖిల్‌పై 16, శికారి సాయి కృష్ణపై 6 సైబర్ ఫిర్యాదులు ఎన్‌సీఆర్‌పీ పోర్టల్‌లో నమోదు అయ్యాయి.వీరు నిర్వహించిన వివిధ బ్యాంకు ఖాతాల విశ్లేషణలో భారీ మొత్తంలో లావాదేవీలు జరిగినట్లు బయటపడింది. ఇప్పటివరకు విశ్లేషించిన ఖాతాల్లో నిమ్మ గజేందర్‌కు చెందిన R.V Traders ఖాతా ద్వారా సుమారు.2.69 కోట్ల రూపాయలు, మగ్గిడి నవీన్ కు చెందిన ాంఖ్రుఅ ఎత్తుఃవతీం ఖాతా ద్వారా సుమారు 2.11 కోట్ల రూపాయలు, మగ్గిడి మహేందర్‌కు చెందిన N.R Enterprises ఖాతా ద్వారా సుమారు 91.36 లక్షల రూపాయలు, మేకల నిఖిల్‌కు చెందిన HR Automobiles Hardware & electricals ఖాతా ద్వారా 1.18 కోట్ల రూపాయలు, శికారి సాయి కృష్ణకు చెందిన హ్ న్ ఎంటర్ప్రైజెస్ ఖాతా ద్వారా 1.28 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగాయి.మొత్తం మీద రూ.3.84 కోట్లకు పైగా నగదు చలామణి జరిగినట్లు నిర్ధారించడం జరిగింది. లోకేశ్వరం మండలానికి చెందిన ముగ్గురు నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, సోన్ మండలానికి చెందిన మరో ఇద్దరిని కూడా అదుపులోకి తీసుకోవడం జరిగింది.వీరికి సంబంధించిన ఇతర బ్యాంకు ఖాతాలు, సైబర్ నేర ముఠాలతో ఉన్న సంబంధాలు, కమీషన్ చెల్లింపులు, డిజిటల్ ఆధారాలపై మరింత లోతైన విచారణ కొనసాగుతోందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. డబ్బు ఆశతో తమ బ్యాంకు ఖాతాలు, ఏటీఎం కార్డులు, చెక్‌బుక్స్, మొబైల్ నంబర్లు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వివరాలను ఇతరులకు అప్పగించవద్దని హెచ్చరించారు. అలాంటి చర్యలు సైబర్ నేరాలకు సహకరించినట్లుగా పరిగణించబడతాయని, అనుమానాస్పద సైబర్ కార్యకలాపాలు గమనించిన వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ లేదా cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఈ కేసు చేదనలో చాక చక్యంగా వ్యవహరించి నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన భైంసా ఏఎస్పీ సాయి కిరణ్,ఐపీఎస్, నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, ముధోల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, సోన్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ,ఎస్.ఐ లు గోపి, అశోక్, సిబ్బందిని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.



## సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

### తొర్రూరు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు

తొర్రూరు, జూన్ 4 వాయిస్ టుడే : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పంచాయతీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికేనని తొర్రూరు తహసిల్దార్ జి శ్రీనివాస్, ఎంపీడీవో కూస వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని పెద్దమంగ్యా తండా, అమ్మాపురం, అమర్ సింగ్ తండా, కొమ్మనపల్లి తండా, వెంకటాపురం, జనస్తాన్ పురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామ సర్పంచ్ లు జాటోత్ రాం లాల్, ముద్దం సునీత వీరారెడ్డి, భూక్య స్వరూప నరేందర్, జాటోత్ గంగా నరేష్, ధారావత్ విజయరవి, సంకెపల్లి స్వాతి మనోహర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో వర్షాకాలం సన్నద్ధత, త్రాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ పై చర్చించారు.ఆయా శాఖల ప్రతినిధులు వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పంచాయతీల్లో లబ్ధిదారులకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు సక్రమంగా అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రజలు అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, త్రాగునీటిని వృధా చేయవద్దన్నారు. వర్షాకాలంలో ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలన్నారు. వరి కొయ్యలు కాల్చవద్దని, పంట మార్పిడి పై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఉప్పల నర్సయ్య,ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు సాయికిరణ్, పూర్ణ చందర్, మోహన్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పి. శ్రీకాంత్, ఉషా రెడ్డి, మహేష్, శివ ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి, గౌసియా, ఉప సర్పంచ్లు మొగుళ్ళ లింగన్న గౌడ్, మేఘ్య నాయక్, జాటోత్ నవీన్ నాయక్, సోమని, విశాల్,వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 04: నిర్మల్ జిల్లా :తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మన ముఖ్య మంత్రి రేవంతన్న ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడపడుచులకు ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఉదయం 10.00 గంటలకు స్థానిక గాంధీచౌక్ 24వ వార్డులో చీరల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక కో-ఆప్షన్ మెంబర్ మేడారం అపర్ణ-ప్రదీప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొట్టె శేఖర్ టీటీడీ డైరెక్టర్ కోటగిరి శ్రీధర్ డాక్టర్స్ సెల్ చైర్మన్ రాజుల జయ శ్రీ, రాజులదేవి లక్ష్మి, నాయకులు శ్రీ బెజ్జరం ప్రదీప్ అర్కరి స్వామి ఇమ్రామ్,సిరాజ్,ర్ పి చిన్నారి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబకంటి మరియు అంబకంటి తండాలలో వి ఓ భవనం, షెడ్ ప్రారంభం



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 04: నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని అంబకంటి తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామీణ మహిళా సంఘాల (వి ఓ) భవనం మరియు షెడ్‌ను ముధోల్ ఎమ్మెల్యే శ్రీ పవార్ రామారావు పటేల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా కలిసి ప్రారంభించారు.గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారతకు దోహదపడే ఈ భవనాన్ని అందుబాటులోకి తీసుకురావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల మార్పిడి విధానాలను అవలంబించాలని సూచించారు.వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా దిగుబడులు పెంచుకోవడంతో పాటు ఆదాయాన్ని కూడా మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. భూగర్భ జలాల పరిరక్షణ నేటి అవసరమని, నీటి వనరులను కాపాడేందుకు ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా చర్యలు చేపడుతోందని తెలిపారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్ తరాలకు నీటి వనరులను సంరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు.

అనంతరం అంబకంటి గ్రామంలో నూతనంగా నిర్మించిన వి ఓ భవనం, ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ పవార్ రామారావు పటేల్ పాల్గొని వాటిని ప్రారంభించారు. మౌలిక వసతుల కల్పన, విద్యా సంస్థల అభివృద్ధి, మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు ,ప్రజాప్రతినిధులుఅధికారులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూతన పంచాయతీ కార్యదర్శి గారికి సన్మానం చేసిన ఇందిరమ్మ గ్రామకమిటీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సురేందర్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్04: నిర్మల్ జిల్లా లోని సారంగాపూర్ మండలం తాంద్ర. జి గ్రామపంచాయతీకి నూతన పంచాయతీ కార్యదర్శిగా నిరటి రఘుచరణ్ 02.06.2026 మంగళవారం రోజున పదవి బాధ్యతలు చేపట్టినరు. కావున ఈ రోజు అనగా 04.06.2026 రోజున తాంద్ర. జి గ్రామ నూతన పంచాయతీ కార్యదర్శి నిరటి రఘుచరణ్ కి ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ శాలువాతో సన్మానం చేసి స్వీట్లు తినిపించా రు. అలాగే సురేందర్ మాట్లాడుతు మా తాంద్ర. జి గ్రామంను అభివృద్ధి పథంలో నడుపలని కోరి సారంగాపూర్ మండలంలో మా తాంద్ర. జి గ్రామంను ముందజలో ఉంచాలని అని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మరెడ్డి, గ్రామ కారోబార్ లాస్మన్న, వార్డ్ మెంబర్ ఉదారపు బుచ్చన్న పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటిన గ్రామ కార్యదర్శి, గ్రామ సర్పంచ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 04: నిర్మల్ జిల్లా లోని సారంగాపూర్ మండలం లోని తాంద్ర. జి. లో జూన్ 05, న ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఉన్నందున ముందస్తుగా 04.06.2026 గురువారం రోజున తాంద్ర. జి గ్రామ ప్రాథమిక పాఠశాల లో గ్రామ పంచాయతీ కార్యదర్శి, నిరటి రఘు చరణ్ మరియు గ్రామ సర్పంచ్ కొప్పుల వెన్నెల గార్లు కలిసి వేప, నిలగిరి, చక్రం పువ్వుల చెట్ల మొక్కలు పెట్టి పర్యావరణని కాపాడాలని అన్నారు. పచ్చదనం - పరిశుభ్రత చెట్ల ను పెంచాలని అన్నారు. ప్రతి మనిషి ఐదు మొక్కలు నటి చెట్లను పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపాధి హామీ క్షేత్ర అధికారి లక్ష్మారెడ్డి, గ్రామ కారోబార్ లస్మన్న, కాంగ్రెస్ పార్టీ సారంగాపూర్ మండల సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్, వార్డ్ మెంబర్లు మౌలాన, జంగిలి రవి నాయకులు గాందరి గంగన్న, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పంటల మార్పిడితో అధిక దిగుబడులు సాధించాలి

**-- రైతులకు సూచన**

**- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా మే-04 వాయిస్ టుడే : ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని రెండు మూడు నాలుగు ఐదు వార్డు ల గ్రామసభలు గురువారం స్థానిక ఆర్యవైశ్య భవన్ లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై,ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు ఎప్పటికీ ఒకే పంటపై ఆధారపడవద్దని కోరారు. పంటల మార్పిడి చేస్తే భూసారం పెరుగుతుందన్నారు. ఇందులో భాగంగా లాభసాటిగా ఉండే పామాయిల్ తోటలు పెంచాలని రైతులకు పిలుపునిచ్చారు. ఆరుతడి, వాణిజ్య పంటలు వేయాలని సూచించారు. తన మూడు ఎకరాల పొలంలోనూ పామాయిల్ తోట సాగు చేయనున్నట్టు చెప్పారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు తొంభై ఎనిమిది శాతం వడ్ల కొనుగోలు పూర్తి చేసినట్టు చెప్పారు. పంటల నిల్వలకు కోటి డెబ్బై లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణం ఇప్పటికే ఎలిగేడు మండలంలో ప్రారంభించినట్టు చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలలో గోదాములను నిర్మించనున్నట్లు తెలిపారు. రైతులు ఇబ్బందులు పడితే రాజకీయంగా తాము సొమ్ము చేసుకోవాలని ప్రతిపక్షాల ఆరాటంగా కనబడుతున్నదన్నారు. రైతులకు మేలు జరిగితే ఓర్వలేక పోతున్నారని చెప్పారు. గతంలో బస్తాకు పది కిలోల చొప్పున వడ్ల కటింగ్ లు పెట్టి వారిని నిలువునా ముంచిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రోగులకు వైద్య సేవలు అందించడంలో పెద్దపల్లి ఆసుపత్రి రాష్ట్రంలోని మంచి గుర్తింపు పొందిందని, ఇటీవల ఈ ఆసుపత్రి ఆరు అవార్డులను పొంది ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, తాహసిల్దార్ బషిరుద్దిన్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, వార్డు కౌన్సిలర్ లు ఈర్ల స్వరూప శేఖర్,గాజుల రాజమల్లయ్య, కందునూరి సమత కుమార్, గరిగే శోభారాణి శ్రీనివాస్, చింతల రాజు, టికే ప్రభాకర్, అమిరిశెట్టి శ్రావణి రాకేష్, కలవల శంకరమ్మ, ఓదేలు సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, గాదాసు మంజుల రవీందర్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్, ఎండి రఫీక్, సాయిరి మహేందర్, ముస్త్యల రవీందర్, కుమార్ కిషోర్, అమిరి శెట్టి రాజలింగం, చిలుక సతీష్, అల్లంకి శ్రీనివాస్, మోబిన్, డిఏఓ, ఏవో, ఉద్యానవన శాఖ శాస్త్రవేత్త, పీహెచ్ సీ వైద్య అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఎన్పీడీసీఎల్ ఏఈ, మెప్మా రిసోర్స్ పర్సన్స్, సిబ్బంది, మహిళలు, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల శాఖల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## బూత్ లెవల్ ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలి

**బీజేపీ శాసనసభా పక్ష నేత నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్04: నిర్మల్ జిల్లా కేంద్రంలో ర్ స్ స్ నిర్వహించిన స్ ఐ ర్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టనున్న స్ ఐ ర్ కార్యక్రమంలో బి ల ఎ-2లు పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలోని ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చూడాలని అన్నారు. అలాగే ఓటరు జాబితాల్లో ఉన్న నకిలీ ఓట్లు, ద్వంద్వ నమోదులు, మరణించిన వారి పేర్లు లేదా ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి వివరాలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో బి ల ఎ-2లు కీలక బాధ్యత వహించాలని తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా అత్యంత ప్రాముఖ్యత కలిగినదని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా ఉండాలంటే ప్రతి బి ల ఎ-2 సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పార్టీ తరఫున నియమించబడిన బి ల ఎ-2లు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఓటరు జాబితాల సవరణ ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ జిల్లా సంఘచాలక్ నూకల విజయ్ కుమార్, నగర సంఘచాలక్ డా. ప్రమోద్ చంద్రా రెడ్డి, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉపాధ్యక్షులు నారి వినోదకుమార్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బి ల ఎ-2లు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు పోశెట్టిని పరామర్శించిన యూనియన్ నాయకులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 04: టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ఉపాధ్యక్షుడు పోశెట్టి ఇటీవల వాహన ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న నేపథ్యంలో గురువారం యూనియన్ జిల్లా నాయకులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కొండూరి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, సభ్యుడు డి.ఎస్. మధు పోశెట్టి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకుని మళ్లీ సాధారణ కార్యకలాపాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ప్రమాదం నుంచి కోలుకుంటున్న పోశెట్టికి యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు తెలిపారు.




## కవి వెంకట్‌కు రాష్ట్ర సాహితీ సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 04: నిర్మల్ నగరానికి చెందిన తెలుగు,సంస్కృతం ప్రముఖపద్యకవి, సంస్కృభాషా ప్రచార సమితి ఆదిలాబాదు, నిజామాబాదు, కరీంనగర్,వరంగల్, మెదక్ ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు లిడా బి.వెంకట్ హైదరబాదులో రాష్ట్ర సాహితీ సన్మానమును పొందారు. శ్రీ త్యాగరాయగానసభ, తెలంగాణరాష్ట్రభాషా సాంస్కృతికశాఖ సంయుక్తనిర్వహణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను పురస్కరించుకొని చిక్కడపల్లిలోగల కళాలలిత కళావేదికలో జరిగిన ప్రపంచ శాంతి అను కవిసమ్మేళనములో ప్రముఖ పద్యకవి , వ్యాఖ్యాత డా బి.వెంకట్ శ్రీత్యాగరాయగానసభ అధ్యక్షులు శ్రీ కళా వి ఎస్ జనార్ధన్ మూర్తి, తెలుగు రాష్ట్రాల జ్ఞాన మహాయజ్ఞం కేంద్రం వ్యవస్థాపకులు, ప్రముఖ ఆధ్యాత్మిక పుస్తకాల రచయిత పురాణపండ శ్రీనివాస్, సినీగేయకవి మౌనశ్రీ మల్లిక్, రక్షణశాఖ విశ్రాంత ఉద్యోగి, సభాసంధానకర్త పెద్దూరి వెంకటదాసు, ప్రముఖ కవయిత్రి శైలజామిత్ర చేతులమీదుగా రాష్ట్ర సాహితీ సన్మానమును పొందారు. 51 మంది కవులు,కవయిత్రులు పాల్గొన్న ఈ కవిసమ్మేళనములో నిర్మల్ జిల్లానుండి ఒక్కరే పాల్గొని ప్రపంచశాంతి, తెలంగాణ సంస్కృతి మొదలగు అంశాలపై సందేశమిచ్చి, కవితాగానం చేశారు.ఇందుకుగాను వెంకట్‌ను అభినందిస్తూ, విష్ణు సహస్రనామాలు, యుగేయుగే పుస్తకాలతోపాటు, ప్రశంసా పత్రము,శాలువాతో సన్మానించారు. నిర్మల్ కవులు వెంకట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ ఘనంగా నిర్వహణ



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-04 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మండలం నారాయణరావుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక తొంభై తొమ్మిది రోజుల కార్యక్రమం పురస్కరించుకుని, గ్రామ సర్పంచ్ నామని రాజిరెడ్డి అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి రవితేజ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, పొలాల్లో వరి కొయ్యలను కాల్చడం వల్ల నేల సారవంతత తగ్గడం, పర్యావరణ కాలుష్యం పెరగడం, ప్రయోజనకర సూక్ష్మజీవులు నశించడం వంటి అనర్థాలు జరుగుతాయని వివరించారు. అలాగే భూమిని శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడం, నేల ఆరోగ్యాన్ని కాపాడే వ్యవసాయ విధానాలు, పంటల నిర్వహణలో పాటించాల్సిన జాగ్రత్తలు ఆధునిక వ్యవసాయ సాంకేతికతల గురించి రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించారు.గ్రామాభివృద్ధి, వ్యవసాయ పురోగతి ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాలపై గ్రామసభలో చర్చించి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నం మణికాంత్ గౌడ్, వార్డు సభ్యులు కన్నం శైలజ, ములుగురి లలిత, గుర్రం రమేష్ గౌడ్, బొమ్మ అరవరిక, పంచాయతీ కార్యదర్శి ఎస్. రాధిక, వ్యవసాయ శాఖ ఏఈఓ రవితేజ, హెల్త్ సూపర్వైజర్ రోజా, ఆర్.ఐ. సమ్మయ్య, జీపీఓ ప్రవీణ్, ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య, హెల్త్ అసిస్టెంట్ జమున రాణి, అంగన్వాడీ టీచర్ పద్మ, ఆశా కార్యకర్త రమణ,గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు..



## శ్రీకాళహస్తిలో సీఎం ఫండ్స్

శ్రీకాళహస్తి,జూన్ 04: వాయిస్ టుడే : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బృందమ్మ నిజంగా అభినందనీయం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ స్వయంగా ముత్యాలమ్మ గుడి వీధికి విచ్చేసి, లబ్ధిదారునికి రూ. 1,50,000 (అక్షరాలా లక్షా యాభై వేల రూపాయల) విలువైన సీఎం ఫండ్ చెక్కును అందజేయడం స్థానికంగా ఉన్న పేద కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుంది. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు అవసరంలో ఉన్న వారికి సకాలంలో వైద్య, ఆర్థిక సహాయాన్ని అందించి కొండంత అండగా మేము ఉన్నాము అని.వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర లబ్ధిదారులకు ఆర్థిక ఆసరా అందించే లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి సీఎం ఫండ్ అందజేస్తున్నారు.ఈ పథకం నేరుగా ప్రజల వద్దకు చేరడం విశేషం.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ కాసరం రమేష్ దిలీబాబు టిడిపి నాయకురాలు రేణుకమ్మ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 04: నిర్మల్ జిల్లా లలో కొనుగోలు కేంద్రాల్లో మిగిలి ఉన్న వరి ధాన్యం సేకరణ ప్రక్రియను జాప్యం లేకుండా వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ భావేష్ నిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ సమావేశంలో మరి ధాన్యం కొనుగోలు అంశంపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోఇప్పటివరకు జరిగిన ధాన్యం కొనుగోలు పురోగతి మిగిలి ఉన్న ధాన్యం నిలువలు కొనుగోలు పూర్తయిన కేంద్రాలు వివరాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఇబ్బంది పడకుండా కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ భావేష్ మిశ్రా అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆఫీస్ మిశ్రా మదన కలెక్టర్ వెంకటేశ్వర్లు శాఖల అధికారులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలీగా సామల పద్మ

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 04: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలిగా మాజీ ఎంపీటీసీ సోమల పద్మ నియమితులయ్యారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సిహెచ్ భవాని ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు సోమల పద్మకు శుభాకాంక్షలు తెలియజేస్తూ. మహిళలను పార్టీ కార్యక్రమంలో మరింత చురుకుగా భాగస్వామ్యం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. సోమల పద్మ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల్ ప్రెసిడెంట్ మాధవి ఫాతిమా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రాజెక్టు పనులు, ఏరియల్ సర్వే చేసిన సీఎం రేవంత్, మంత్రులు ఉత్తమ్, జూపల్లి, వాకిటి శ్రీహరి

మక్తల్ జూన్ 4వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. కృష్ణా , భీమా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై గురువారం ముఖ్యమంత్రి బెంగుళూరు నుంచి నేరుగా మక్తల్ చేరుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు లకు మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ ప్రియాంక లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి,మంత్రులు వీక్షించారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భీమా కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనులు పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ప్లాన్ మ్యాప్స్ ద్వారా ముఖ్యమంత్రికి ఇరిగేషన్ అధికారులు వివరించారు. తర్వాత మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా కాట్రేవుపల్లి లో నిర్మిస్తున్న పంప్ హౌస్ ను పరిశీలించారు. మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, వైస్ చైర్మన్ శేవిరెడ్డి , నాయకులు బాలకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, పటేల్చంద్రశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్,కట్టా సురేష్ గుప్తా, గణేష్ కుమార్, లక్ష్మారెడ్డి, బోయ రవికుమార్, అమర్, కావలి రాజేందర్, వాకిటి శ్యామ్, మార్కెట్ డైరెక్టర్ లు, సలాం , ఫయాజ్, వార్డు కౌన్సిలర్ లు, రైమ్ పటేల్, ఆలుకూరి.పావని, కోఆప్షన్, లక్ష్మణ్, శంషుద్దీన్, వెంకటేష్,సర్పంచ్ లు అధ్యక్షురాలు, సుమిత్రమ్మ, రవికుమార్ యాదవ్, చంద్రకాంత్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



## బోల్సా ఏఈఓగా అంబదాస్ బాధ్యతలు స్వీకరణ

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 04: నిర్మల్ జిల్లా తానూర్ మండలంలోనీ బోల్సా గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి ఏ ఈ ఓ గా అంబదాసు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు గ్రామ వ్యవసాయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఏఈఓ అంబదాసు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుదర్శన్ ఎంపీ ఓ హెచ్ ఎం దత్తు కార్యదర్శులు వినయ్ కుమార్ తిరుపతి రెడ్డి స్థానిక రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

VOICE OF PRAJALU వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..

హైదరాబాద్
శుక్రవారం 5 జూన్ 2026




## స్వచ్ఛ్ గావ్-సురక్షిత్ జలవాయు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే జూన్ 04: నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలో గురువారం జరిగిన స్వచ్ఛ్ గావ్ సురక్షిత జలవాయువు కార్యక్రమంలో నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించేందుకు చెట్లు పెంపకం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి చర్యలు అవసరమని ఆయన సూచించారు. గ్రామ ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనజ గ్రామ కార్యదర్శి మరియు గ్రామ యువకులు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నర్సాపూర్ (వాయిస్ టుడే) : నర్సాపూర్ నియోజకవర్గంలో హత్నూర మండల పరిధిలోని తురకల ఖానాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003 2004 విద్యార్థులు బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం గురువారం నాడు ఘనంగా జరుపుకున్నారు ఈ సమావేశం ఏర్పాటు చేసుకొని ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులు చేసుకున్నారు పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు కొన్ని సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసుకొని ఒకరినొకరు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు చిన్ననాటి జ్ఞాపకాలలో గుర్తు చేసుకుంటూ ఆనాడు చదువు చెప్పిన గురువుల క్రమశిక్షణతో నేడు వివిధ స్థాయిలో స్థిరపడి చిన్ననాటి చిలిపి గుర్తులను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు అనంతరం భోజనం చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పూర్వ విద్యార్థులు కర్రె మల్లేశం నాగేష్ గౌడ్ శేఖర్ నాగభూషణం కరుణాకర్ ఏ శేఖర్ గౌడ్ ఎం మహేష్ బాలయ్య భూపతి సురేష్ మచ్చల వి ప్రభు షాదుల్లాగా రాజు సత్తార్ రాజకుమార్ ఎస్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గేమ్ చేంజర్‌గా ఆయిల్ ఫాం సాగు

### సాకారమైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కల



ఖమ్మం , జూన్ 4 ( వాయిస్ టుడే ) : ఆయిల్ ఫామ్ సాగులో దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణ నేషనల్ మిషన్ ఆన్ ఏడిబుల్ ఆయిల్స్ పథకంలో మొదటి స్థానంలో తెలంగాణ జాతీయ ఆయిల్ ఫామ్ సాగులో 36 శాతం తెలంగాణ వాటా. తెలంగాణ లో 1.16 లక్షల హెక్టార్లలో 79 448 మంది రైతులు పామాయిల్ సాగు టన్ను పామాయిల్ గెలలు ధర 23,501 తెలంగాణ గేమ్ చేంజర్ గా ఆయిల్ ఫామ్ సాగు.ఆయిల్ ఫామ్ సాగుకు బాటలు వేసిన మంత్రి తుమ్మల

ఎన్టీఆర్ హయంలో పామాయిల్ సాగుకు శ్రీకారం చుట్టిన మంత్రి తుమ్మల, చంద్రబాబు కేసీఆర్ పాలనలో పామాయిల్ సాగు విస్తరణ బాటలు వేసిన మంత్రి తుమ్మల, సీఎం రేవంత్ పాలనలో యావత్ దేశానికే ఆయిల్ ఫామ్ హబ్ గా తెలంగాణ. రైతే రాష్ట్ర మంత్రి గా ఉంటే ఏమి జరుగుతుంది అనే ప్రశ్నకు నిలువెత్తు నిదర్శనం మంత్రి తుమ్మల. మంత్రులంటే కాంట్రాక్టులు కమీషన్లు భూదందాలు చేసే వాళ్లను చూసాం.కానీ రైతు బిడ్డ రైతైన తుమ్మల నాగేశ్వరరావు 1986 లో ఎన్టీఆర్ క్యాబినెట్ లో మంత్రిగా అవకాశం దక్కితే. భద్రాద్రి సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు తో మంత్రి పదవి ప్రజా సేవ కోసమే అంటున్న తుమ్మల.

## సాగర్ బ్రిడ్జి నిర్మించండి: బోగ్గువీటి సరళ

### రాబోయే కాలంలో బ్రిడ్జి కోసం దశల వారీగా ఆందోళన




ఖమ్మం, జూన్ 4 ( వాయిస్ టుడే ): సిపిఎం పార్టీ ఖానాపూరం హవేలీ ఆధ్వర్యంలో టేకులపల్లి డబుల్ బెడ్ రూం క్వార్టర్స్ నుంచి శ్రీ లక్ష్మీ నగర్ రోడ్ నెంబర్ 32 రహదారి మీదుగా శ్రీ శ్రీ సర్కిల్ వరకు సాగర్ కాల్వ పై వెంటనే బ్రిడ్జి నిర్మించి స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని జూవీ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బోగ్గువీటి సరళ డిమాండ్ చేశారు. పార్టీ బృందం గురువారం పర్యటన చేసి ప్రజల దగ్గర సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బోగ్గువీటి సరళ మాట్లాడుతూ ఏడో డివిజన్ పరిధిలోని కెసిఆర్ టవర్ లో గత ప్రభుత్వం నిరుపేదలకు 1200 కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇచ్చారు అని తెలిపారు. వారికి అక్కడ సరైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు వైఫల్యం చెందారు అని వివరించారు. వారికి మౌలిక వసతుల్లో భాగంగా కనీసం త్రాగు నీరు సౌకర్యం కూడా సరిగ్గా లేదు అని ఆరోపించారు. వేసవి కాలం అవడంతో ఈ సమస్య మరింత పెరిగి చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలిపారు. వాటర్ సమస్యపై కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా కూడా చేశామని చెప్పారు. ఓవర్ ట్యాంక్ లు ఏర్పాటు చేసి కమిషనర్ తక్షణమే చర్యలు తీసుకోవాలి త్రాగు నీరు సౌకర్యం రోజూ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఈ ప్రాంత ప్రజలు బైపాస్ రోడ్ కు రావాలంటే చుట్టూ తిరిగి టేకులపల్లి బ్రిడ్జి మీదుగా రావాల్సిన పరిస్థితి ఏర్పడింది అని, ఈ సమస్య ను దృష్టిలో ఉంచుకుని డైరెక్టర్ గా బైపాస్ రోడ్ కు నూతన బ్రిడ్జి ఏర్పాటు చేయాలని గత కొంతకాలంగా ఆందోళన లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూం క్వార్టర్స్ నుంచి శ్రీలక్ష్మి నగర్ 32 రహదారి మీదుగా శ్రీ శ్రీ సర్కిల్ వరకు సాగర్ కాల్వ పై నూతన బ్రిడ్జి నిర్మించడం వల్ల డబల్ బెడ్ రూమ్స్ లో నివసిస్తున్న ఐదువేల జనాభాకి అట్లాగే శ్రీ లక్ష్మీనగర్ లో నివాసం ఉంటున్న ప్రజలకు, మరియు చుట్టుపక్కల ప్రజలకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. తక్షనమే బ్రిడ్జి నిర్మించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా మంత్రి , కార్పొరేషన్ కమిషనర్ చొరవ తీసుకుని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

# గ్లోబల్ సిటీగా కరీంనగర్ అడుగులు

### స్మార్ట్ సిటీ కా మతలబ్ సిర్ఫ్ టెక్నాలజీ నహీం, బల్కి లోగోం కీ జిందగీ కో ఆసాన్ బనానా హై

### ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ సమావేశంలో హిందీ ప్రసంగంతో ఆకట్టుకున్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్




కరీంనగర్,జూన్ 04(వాయిస్ టుడే): కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ స్మార్ట్ సిటీ నిధులతో గ్లోబల్ సిటీ దిశగా అడుగులు వేస్తోందని ఇది తెలంగాణకే గర్వకారణం అని కరీంనగర్ మున్సిపల్ మేయర్ మేయర్ కొలగని శ్రీనివాస్ అన్నారు.ఉత్తరాఖండ్ రాష్ట్రం ఋషి కేష్ లో జరిగిన ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ 117 వ సమావేశంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ సమావేశంలో పాల్గొన్న ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి,రాష్ట్ర మంత్రులు,ఎంపీలు,సహచర మేయర్లు,అధికారులందరికీ నమస్కారాలు తెలియజేసి కరీంనగర్ స్మార్ట్ సిటీ,అర్బన్ డెవలప్మెంట్ గురించి హిందీలో తన ప్రసంగాన్ని కొనసాగించి అందర్నీ ఆకట్టుకున్నారు.ముఖ్యంగా స్మార్ట్ సిటీ కా మతలబ్ సిర్ఫ్ టెక్నాలజీ నహీం,బల్కి లోగోం కీ జిందగీ కో ఆసాన్ బనానా హై (స్మార్ట్ సిటీ అంటే కేవలం సాంకేతికత మాత్రమే కాదు, ప్రజల జీవితాలను సులభతరం చేయడం) అని అన్నారు. కరీంనగర్,తెలంగాణలోని ఒక ముఖ్యమైన, వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని,దీనిని కేంద్ర ప్రభుత్వ 'స్మార్ట్ సిటీ మిషన్' కింద ఎంపిక చేశారన్నారు. కరీంనగర్‌ను ఒక ఆధునిక నగరంగా మార్చడానికి అనేక పెద్ద మార్పులు జరుగుతున్నాయన్నారు. నగరంలో స్మార్ట్ రోడ్లు,ఫుట్‌పాత్‌లు, డ్రైనేజీలు,నగరం మొత్తం సీసీటీవీ కెమెరాలు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రతను పెంచడానికి అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రధానంగా కరీంనగర్‌లో స్వచ్ఛమైన నీరు,మంచి డ్రైనేజీ వ్యవస్థ,మెరుగైన రోడ్లు,అందమైన పార్కులను నిర్మించి ప్రజలకుమెరుగైన వాతావరణాన్ని అందించే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావనంతరం ప్రప్రదమంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను బిజెపి కైవసం చేసుకుంది. ఇది తెలంగాణలోనే బీజేపీకి ఒక చారిత్రక విజయం లాంటిది అని మేయర్ కోలగని శ్రీనివాస్ తన ప్రసంగాన్ని ముగించారు.ముగింపు సమావేశానికి ఉత్తరాఖండ్ మంత్రి మదన్ కౌశిక్ జి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మదన్ కౌశిక్ జి మేయర్ కొలగని శ్రీనివాస్ ను సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.

## బీఎస్ఎన్ఎల్ సేవలను మెరుగుపరచాలి

### ఉన్నతాధికారులతో సమీక్షలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి



ఖమ్మం , జూన్ 4 ( వాయిస్ టుడే ): ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం, జిల్లాల్లో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ సేవలను అత్యున్నత ప్రమాణాలతో అందించాలని, మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యలు లేకుండా నిరంతరాయంగా సేవలు అందేలా చూడాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ లోని తన నివాసంలో టెలికాం విభాగం (ఇంశీ), ఏపీఎల్ఎస్ఏ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి. భాస్కరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ జి. గణేష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ కె.లక్ష్మణ కుమార్ మరియు బిఎస్ఎన్ఎల్ హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సి. రమణలతో ఆయన సమీక్ష నిర్వహించారు.

### 25 కొత్త టవర్ల ఏర్పాటు ఆవశ్యకత వివరించిన ఎంపీ

ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ, ఇటీవల కేంద్ర టెలికాం కార్యదర్శిని కలిసి ఉభయ జిల్లాల్లో ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీ సమస్యను అధిగమించడానికి 25 నూతన టవర్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు గుర్తు చేశారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాలు, సరిహద్దు గ్రామాల్లో ఫోన్, ఇంటర్నెట్ సేవలు నిరంతరాయంగా అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నెట్‌వర్క్ సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను గుర్తించి, సత్వరం చర్యలు తీసుకోవాలని ఎంపీ ఆదేశించారు. ఈ సమావేశంలో అధికారులు టవర్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రస్తుత స్థితిగతులు, సాంకేతిక అంశాలను ఎంపీకి వివరించారు.

## ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



ఖమ్మం , జూన్ 04( వాయిస్ టుడే ) : ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు విలాస్ దుబే, అమృత గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ శిక్షణ కార్యక్రమంలో ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినిధులు ఎన్యుమరేషన్ ఫారాల ముద్రణ, పంపిణీ, ఓటర్ల నుంచి స్వీకరించిన ఎన్యుమరేషన్ ఫారాలను డిజిటలైజేషన్ చేయడం, డేటా నమోదు, ధృవీకరణ ప్రక్రియలు,తదితర అంశాలపై అధికారులకు శిక్షణ అందించారు. శిక్షణ అనంతరం లిజిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులతో మాట్లాడుతూలిజిల్లాలో మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయిన వాటిని, సూపర్వైజర్లు మ్యాపింగ్‌ను మరోసారి క్షుణ్ణంగా ధృవీకరించాలని సూచించారు. 2002 ఎస్ఐఆర్ ఓటర్లు, వారి కుటుంబ సభ్యుల వివరాలను తప్పనిసరిగా మ్యాప్ చేసి క్రాస్ వెరిఫికేషన్ నిర్వహించాలని తెలిపారు. ప్రతి అర్హుడైన వ్యక్తికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని, రాజకీయ పార్టీలకు అనుబంధం లేని వాలంటీర్లను గుర్తించి వారికి తగిన శిక్షణ అందించాలని ఆదేశించారు. మ్యాపింగ్ పూర్తైన అనంతరం మిగిలిన ఓటర్లందరి నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల్లో నమోదయ్యే ఎపిక్ (EPIC) నంబర్‌తో పాటు ఇతర వివరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా బీఎల్‌వోలకు పూర్తి స్థాయి శిక్షణ అందేలా సూపర్వైజర్లు పర్యవేక్షించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన ఫారాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డీఆర్ఓ, ఆర్డీఓ శ్రీనివాస్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజు, డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళకు రక్తదానం



కరీంనగర్,జూన్ 04(వాయిస్ టుడే): జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానంతో ఆపదలో మహిళను ఆదుకున్నట్లు ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపి కృష్ణ తెలిపారు. కరీంనగర్ కు చెందిన మహిళ అనారోగ్యంతో మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆపదలో ఓ పాజిటివ్ రక్తం అవసరం కాగా ఆసరా పౌండేషన్ కోశాధికారి శ్రీరామోజు నిఖిల్ 28వ సారి రక్తదానంతో ఆదుకున్నాడు.ఈ సందర్భంగా రక్తదానంతో ప్రాణదాతగా నిలిచిన నిఖిల్ ను ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆర్.గోపి కృష్ణ సభ్యులు ఎ.మహేందర్, కె.సతీష్, బి. మహేష్,జి.తిరుపతి,ఎం.రవిచందర్ అభినందించారు.

## కరీంనగర్ వాసి నగునూరి రమేష్ చారీకి విశ్వకర్మ లెజెండ్ అవార్డు 2026



కరీంనగర్, జూన్ 04(వాయిస్ టుడే): కరీంనగర్ చింతకుంటకి చెందిన నగునూరి రమేష్ చారీకి విశ్వకర్మ లెజెండ్ అవార్డు 2026 దక్కింది. విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ దశాబ్ది ఉత్సవాలలో భాగంగాహైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రశీలో నిర్వహించిన ప్రత్యేక ప్రోగ్రాంలో నగునూరి రమేష్ చారీకి విశ్వకర్మ లెజెండ్ అవార్డును ప్రధానం చేశారు.విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ వ్యవస్థాపకులు విశ్వనాథుల పుష్ప గిరి,కమిటీ సభ్యులు,ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏసీపి కిరణ్ కుమార్,అడిషనల్ కలెక్టర్ వెంకటచారీ చేతుల మీదుగా నగునూరి రమేష్ చారి ఈ పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా రమేష్ చారి మాట్లాడుతూ విశ్వకర్మ లెజెండ్ అవార్డు రావడం గర్వంగా, సంతోషంగా ఉందన్నారు.భారతదేశం లోనే కరీంనగర్ సిల్వర్ పిలిగ్రీ హ్యాండీక్రఫీ కళకు ఓ ప్రత్యేక గుర్తింపు ఉందని,ఆ దిశలోనే ఈ కళను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుర్తించి,ప్రోత్సహించారన్నారు.ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని,విశ్వకర్మల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



## స్థానిక సమస్యల పరిష్కారానికి డివిజన్ స్థాయిలో సభలు

### డిప్యూటీ మేయర్ సునీల్ రావు

కరీంనగర్, జూన్ 04(వాయిస్ టుడే): డివిజన్ స్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించడానికి డివిజన్ సభలు ఉపయోగ పడతాయని నగర డిప్యూటీ మేయర్ సునీల్ రావు అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రేకుర్తి డివిజన్ ప్రత్యేక వార్డుల సభలో కలెక్టర్ చిత్ర మిశ్రాతో కలిసి పాల్గొన్న సునీల్ రావు మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారం,డివిజన్ అభివృద్ధి తదితర అంశాలపై చర్చించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని కావున ప్రజలు డివిజన్ స్థాయి సభల్లో వారి సమస్యలు నేరుగా అధికారుల దృష్టికి తీసుక రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,మున్సిపల్ కార్పొరేటర్లు,వివిధ విభాగాల మున్సిపల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## జగిత్యాల జాతీయ రహదారిపై బీజేపీ సర్కారు మోసపూరిత ప్రకటనలు: సుంకే రవిశంకర్

కరీంనగర్, జూన్ 04(వాయిస్ టుడే): 2016లోనే మంజూరైన జాతీయ రహదారిని,ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొత్తగా ఆమోదించినట్లుగా చిత్రీకరిస్తూ ప్రజలను మోసం చేస్తోందని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ ధ్వజమెత్తారు.కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ నాటి సీఎం కేసీఆర్,ఎంపీ వినోద్ కుమార్ కృషి ఫలితంగా ఎన్.హెచ్ 563 మంజూరైందని,అప్పుడే టెండర్లు పూర్తయ్యాయని గుర్తుచేశారు.గతంలోనే భూసేకరణ, పరిహారం చెల్లింపులు కూడా జరిగాయని,కరీంనగర్-వరంగల్ మధ్య పనులు 60 శాతం పూర్తయ్యాయని తెలిపారు.అప్పటికే మంజూరైన పనులను తామే కొత్తగా తెచ్చినట్లుగా బండి సంజయ్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.తట్టెడు మట్టి కూడా తీయకుండా పదే పదే పనులు ప్రారంభించామంటూ ఎంపీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలు ఈ మోసపూరిత ప్రకటనలను గమనిస్తున్నారని,అభివృద్ధిని అడ్డుకుంటూ రాజకీయ లబ్ధి పొందడం తగదని ఆయన హెచ్చరించారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**